# సంతానలేమిపై అపోహలు వీడాలి!

- దేశవ్యాప్తంగా 'ఓయాసిస్ ఫెర్టిలిటీ ఐవీఎఫ్ డ్రైవ్స్' ప్రారంభం
- పురుషుల్లోనూ సమస్యలు ఉండొచ్చు..సకాలంలో చికిత్సతో సంతానం సాధ్యమే




హనుమకొండ, జూలై 23 (వుదయం ప్రతినిధి) : సంతానలేమిపై సమాజంలో నెలకొన్న అపోహలను తొలగించి,శాస్త్రీయ అవగాహన కల్పించేందుకు ఓయాసిస్ ఫెర్టిలిటీ దేశవ్యాప్తంగా'ఓయాసిస్ ఫెర్టిలిటీ ఐవీఎఫ్ డ్రైవ్స్'కార్యక్రమాన్ని ప్రారంభించింది. భారతదేశంలో తొలిసారిగా చేపట్టిన ఈ ప్రచారం ద్వారా సంతానలేమికి సంబంధించిన సరైన సమాచారాన్ని ప్రజలకు చేరవేసి,సకాలంలో వైద్యులను సంప్రదించేలా ప్రోత్సహించనున్నట్లు సంస్థ తెలిపింది. ఈ సందర్భంగా ఓయాసిస్ ఫెర్టిలిటీ మెడికల్ హెడ్ డాక్టర్ జి.దుర్గారావు,రీజినల్ మెడికల్ హెడ్ జలగం కావ్య రావు మాట్లాడుతూ..సంతానలేమి మహిళలకు మాత్రమే సంబంధించిన సమస్య కాదని,పురుషుల్లోనూ పలు కారణాల వల్ల ఈ సమస్య ఏర్పడుతుందని అన్నారు. వివాహమైన ఏడాది పాటు సహజంగా గర్భం దాల్చకపోతే ఆలస్యం చేయకుండా ఫెర్టిలిటీ నిపుణులను సంప్రదించాలని సూచించారు. మారుతున్న జీవనశైలి,ఒత్తిడి,ఆలస్య వివాహాలు,పర్యావరణ ప్రభావం,ఇతర ఆరోగ్య సమస్యల కారణంగా సంతానలేమి కేసులు పెరుగుతున్నాయని తెలిపారు. అయితే ఆధునిక వైద్య సాంకేతికతతో ఐవీఎఫ్,ఐయూఐ,ఐసీఎస్ఐ,పీజీటీ-ఏ వంటి చికిత్సల ద్వారా అనేక మంది దంపతులకు సంతానం కలిగే అవకాశాలు మెరుగుపడ్డాయని వివరించారు. ప్రచార కార్యక్రమంలో భాగంగా దేశవ్యాప్తంగా పలు నగరాల్లో అవగాహన సదస్సులు,నిపుణుల సలహాలు,ఉచిత సంప్రదింపులు నిర్వహించనున్నట్లు సంస్థ వెల్లడించింది. సంతానలేమిపై ఉన్న భయాలు,అపోహలను తొలగించి శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించడమే ఈ కార్యక్రమం లక్ష్యమని పేర్కొంది. 2009లో స్థాపితమైన ఓయాసిస్ ఫెర్టిలిటీ ప్రస్తుతం దేశవ్యాప్తంగా 29 కేంద్రాల ద్వారా సేవలు అందిస్తోంది .అధునాతన సాంకేతికత,అనుభవజ్ఞులైన వైద్య బృందంతో సంతానలేమి చికిత్సలో నాణ్యమైన సేవలు అందిస్తున్నట్లు సంస్థ వెల్లడించింది.

# ఢిల్లీలో విద్యార్థులపై లాఠీచార్జ్ అమానుషం



భూపాలపల్లి జులై 23(వుదయం విలేకరి)
ఢిల్లీలో గత రెండు రోజుల నుండి విద్యార్థులు యువత నీట్ పేపర్ లీకేజ్ అంశంపై కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూ నిరసన గలాన్ని ప్రదర్శిస్తే ఆ అంశానికి సంబంధించిన సమస్యపై సానుకూలమైన ప్రకటన ఇవ్వకుండా విద్యార్థులపై లాఠీచార్జ్ చేయడం బాధాకరమని, ఈ పేపర్ లీకేజీ కి బాధ్యత వహించి కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తక్షణమే రాజీనామా చేయాలని బిఆరెస్ నాయకుడు కిరణ్ గురువారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. దేశంలో విద్యా వ్యవస్థను ప్రతి పేదవారికి పారదర్శకంగా అందించే విధంగా చట్టాలు తీసుకురావాలని, పార్లమెంట్ లో చర్చ పెట్టాలని తెలిపారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం ప్రశ్నిస్తున్న విద్యార్థి ,యువతపై దాడులను మాని వారు ప్రతిపాదించిన అంశాలను పరిగణలోకి తీసుకొని పరిష్కరించే దిశలో ఆలోచించాలని డిమాండ్ చేశారు.

# దోస్తు ప్రవేశాలకు చివరి అవకాశం



భూపాలపల్లి జులై 23(వుదయం విలేకరి)
తెలంగాణ ప్రభుత్వ కమిషనర్ ఆఫ్ కాలేజెస్ ఎడ్యుకేషన్ ఉత్తర్వుల మేరకు దోస్తు స్పెషల్ పేస్ అడ్మిషన్స్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల భూపాలపల్లిలో జరుగుతున్నాయని ప్రిన్సిపాల్ డాక్టర్ రమణారావు గురువారం ఒక ప్రకటనలో తెలియజేశారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల భూపాలపల్లిలో బిఏ(జదీూజ), బీకాం (జూ, దీఖీ×), బీఎస్సీ(ద్గీజ,ద్గీజం, వీూజ,వీూజం) కోర్సులలో అవకాశం కలదని,ఈ అవకాశాన్ని ఈనెల 26వ తారీకు వరకు నమోదు చేసుకోగలరని వెబ్ ఆప్షన్స్ కి 27వ తారీకు వరకు అవకాశం ఉందని,రెగ్యులర్ విధానంలో డిగ్రీ చేయాలనుకునే విద్యార్థులు ఈ చివరి అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని డిగ్రీలో అడ్మిషన్ పొందగలరని ఆయన కోరారు.

# నేడు తెలంగాణ ఉద్యమకారుల నూతన మండల కమిటీ ఎన్నిక



చిట్యాల జులై 23(వుదయం ప్రతినిధి)
చిట్యాల మండల తెలంగాణ ఉద్యమకారుల నూతన మండల కమిటీ ఎన్నిక శుక్రవారం (నేడు) నిర్వహించనున్నట్లు తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు జన్నె యుగేందర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. చిట్యాల మండల కేంద్రంలో ఉదయం 10 గంటలకు జరిగే ఈ కార్యక్రమానికి జిల్లా జేఏసీ కన్వీనర్ పైడిపల్లి రమేష్, మండల రవీందర్ రెడ్డి, పున్నం రవి, క్యాతరాజు సాంబమూర్తి తదితరులు హాజరుకానున్నట్లు వెల్లడించారు పార్టీలకు అతీతంగా తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాడిన ఉద్యమకారులు, అమరుల కుటుంబ సభ్యులు, బైండోవర్ కేసులు ఎదుర్కొన్న వారు, జైలుకు వెళ్లిన ఉద్యమకారులతో మండల కమిటీని ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. తెలంగాణ ఉద్యమకారుల సమస్యల పరిష్కారం, హక్కుల సాధన కోసం మండల స్థాయిలో ఉద్యమకారులను ఏకం చేసి, జిల్లా మరియు రాష్ట్ర నాయకత్వానికి అనుసంధానంగా ఈ కమిటీ పనిచేస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి మండలంలోని తెలంగాణ ఉద్యమకారులందరూ తప్పనిసరిగా హాజరై విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.

# నీట్ పేపర్ లీక్‌పై కాంగ్రెస్ నిరసన.. మోదీ దిష్టిబొమ్మ దహనం



రాయపర్తి జూలై 23( వుదయం ప్రతినిధి): నీట్ పరీక్ష పేపర్ లీక్ ఘటనతో విద్యార్థుల భవిష్యత్ ప్రశ్నార్థకంగా మారిందని ఆరోపిస్తూ, ఢిల్లీలో శాంతియుత నిరసన తెలిపిన లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ, ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి ప్రియాంకా గాంధీలను అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ వరంగల్ జిల్లా రాయపర్తి మండల కాంగ్రెస్ నాయకులు గురువారం ఆందోళన నిర్వహించారు. పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రధాని నరేంద్ర మోదీ దిష్టిబొమ్మను దహనం చేసి శాంతియుత నిరసన ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా రవీందర్ రెడ్డి మాట్లాడుతూ, నీట్ పరీక్ష పేపర్ లీక్ కారణంగా లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్ అనిశ్చితిలో పడిందన్నారు. విద్యార్థులపై జరిగిన లాఠీచార్జ్‌కి బాధ్యత వహిస్తూ ప్రధాని నరేంద్ర మోదీ దేశానికి క్షమాపణ చెప్పాలని, నీట్ పేపర్ లీక్ వ్యవహారంపై కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ నైతిక బాధ్యత వహించి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థులపై దాడి అంటే దేశ భవిష్యత్తుపై దాడి చేసినట్టేనని, యువత గొంతును అణచివేయడం సాధ్యం కాదని, విద్యార్థుల హక్కులు, భవిష్యత్తు కోసం కాంగ్రెస్ పార్టీ పోరాటం కొనసాగిస్తుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తొర్రూర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు హమ్యా నాయక్, వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సరికొండ కృష్ణారెడ్డి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు కందికట్ల యాకయ్య, గబ్బెట బాబు,ప్రజాప్రతినిధులు, మండల కాంగ్రెస్ ముఖ్య నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు, విద్యార్థి అనుబంధ సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



# పద్మశాలి టీచర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ - తొర్రూరు నూతన కమిటీ ఎన్నిక .

తొర్రూరు జూలై 23 (వుదయం ప్రతినిధి):
తొర్రూరు పట్టణ కేంద్రంలో గుబౌగా వ్యవస్థాపకులు బుదారపు శ్రీనివాస్ ఆధ్వర్యంలో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులు -దాసరి చంద్రమౌళి. ప్రధాన కార్యదర్శి- భోగ సంపత్. కోశాధికారి -చందా రవీంద్రకుమార్ లను ఎన్నుకోవడం జరిగింది. అదేవిధంగా శ్రీనివాస్ మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన సభ్యులు సంఘానికి నియమాలకు కట్టుబడి ఉండి సంఘం ఎదుగుదలకు సహాయపడాలని మరియు తెలివైన, బీద పద్మశాలి విద్యార్థులను గురించి సహాయం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి టీచర్స్ మరియు కుల బాంధవులు తదితరులు పాల్గొన్నారు.

# నార్కోటిక్ డాగ్‌తో గంజా నిందితుల వినియోగదారుల ఇళ్లలో పోలీసుల ఆకస్మిక తనిఖీలు



భూపాలపల్లి జులై 23(వుదయం విలేకరి)
గంజా నిర్మూలనే లక్ష్యం నార్కోటిక్ డాగ్‌తో గంజా నిందితులు, వినియోగదారుల ఇళ్లలో సీసీఎస్ పోలీసుల ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు భూపాలపల్లి జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్, ఆదేశాల మేరకు జిల్లా సీసీఎస్ పోలీసులు గురువారం నార్కోటిక్ డాగ్ సహాయంతో భూపాలపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని రాంనగర్, కాకతీయ కాలనీ, జంగేడు, ఖాసింపల్లి ప్రాంతాల్లో గతంలో గంజా కేసుల్లో నిందితులుగా ఉన్న వ్యక్తులు, గంజా వినియోగదారుల ఇళ్లు మరియు పరిసర ప్రాంతాల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. తనిఖీల సందర్భంగా గంజా నిందితులు, వినియోగదారులు మరియు వారి కుటుంబ సభ్యులతో పోలీసులు మాట్లాడి గంజా విక్రయం, రవాణా, నిల్వ, వినియోగం వంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పూర్తిగా దూరంగా ఉండాలని సూచించారు. అలాగే గంజా వినియోగిస్తున్న వారిపై, గంజా సేవిస్తున్న వారిపై కఠిన నిఘా కొనసాగుతోందని, భవిష్యత్తులో ఎవరైనా గంజా సేవిస్తున్నట్లు లేదా గంజా సంబంధిత నేరాల్లో పాల్గొన్నట్లు గుర్తిస్తే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించడం జరిగింది. జిల్లాలో మాదకద్రవ్యాల నిర్మూలనకు ప్రత్యేక చర్యలు కొనసాగుతున్నాయని, గంజా విక్రయం, రవాణా లేదా వినియోగానికి సంబంధించిన సమాచారం తెలిసిన వెంటనే ప్రజలు సమీప పోలీస్ స్టేషన్ లేదా జిల్లా పోలీసులకు సమాచారం అందించి సహకరించాలని సీసీఎస్ పోలీసులు విజ్ఞప్తి చేశారు. మాదకద్రవ్యాల రహిత సమాజ నిర్మాణమే లక్ష్యంగా జిల్లా పోలీసులు నార్కోటిక్ డాగ్ సహాయంతో ప్రత్యేక తనిఖీలు, నిఘా చర్యలు, అవగాహన కార్యక్రమాలను నిరంతరం నిర్వహిస్తూ గంజా నిర్మూలనకు కట్టుదిట్టమైన చర్యలు కొనసాగిస్తారని తెలిపారు.

# జీవితంలో రాణించాలంటే కమ్యూనికేషన్ స్కిల్స్ నైపుణ్యం అవసరం



భూపాలపల్లి జులై 23(వుదయం విలేకరి)
జీవితంలో రాణించాలంటే కమ్యూనికేషన్ స్కిల్స్ నైపుణ్యం అవసరం అని గోదావరిఖని పిజి కాలేజ్ ప్రిన్సిపల్ డాక్టర్ ఈ మనోహర్ తెలిపారు శాతవాహన యూనివర్సిటీ కరీంనగర్ వారు నిర్వహిస్తున్న100 రోజుల అకాడమిక్ ఎంపవర్మెంట్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోప్రణాళిక లో భాగంగా యూనివర్సిటీ మరియు డిగ్రీ కళాశాల ఇంగ్లీష్ డిపార్ట్మెంట్ అధ్యాపకులు కే మున్నయ్య ఆధ్వర్యంలో గురువారం మహాదేవపూర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రెండు రోజులకమ్యూనికేషన్ స్కిల్స్ పై అవగాహన సదస్సు నిర్వహించారు మొదటి రోజు నిర్వహించిన సదస్సు లో డాక్టర్ ఈ మనోహర్ పాల్గొని మాట్లాడుతూ జీవితంలో రాణించాలంటే కమ్యూనికేషన్ స్కిల్స్ లో నైపుణ్యం సాధించాల్సిన అవసరం ఉందని అట్లా నైపుణ్యాలు సాధించిన విద్యార్థిని విద్యార్థులే తొందరగా జీవితంలో ఆయా వృత్తుల్లో ముందుగా రాణిస్తారని తెలియజేశారు ఈ కార్యక్రమంలో డాక్టర్ జన్ను విజయకుమార్, అకాడమిక్ కోఆర్డినేటర్ వేముల రమేష్, జి రమేష్ తో పాటు ఎన్.ఎస్.ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్, మాధవి తోపాటు అధ్యాపక మరియు అధ్యాపకేతర బృందం విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# నేషనల్ హైవే రహదారి ఇరువైపుల చెట్ల తొలగింపు



భూపాలపల్లి జులై 23(వుదయం విలేకరి)
నేషనల్ హైవే రహదారి ఇరువైపుల చెట్లను గురువారం కుదురుపల్లి గ్రామ సర్పంచ్ చల్ల సమ్మిరెడ్డి తొలగించే విధంగా చర్యలు చేపట్టారు మహాదేవపూర్ నుండి కాళేశ్వరం వెళ్ళే నేషనల్ హైవే రోడ్డు పైన కుదురుపల్లి గ్రామానికి దగ్గర రాత్రి గాలి వాన వలన ప్రధాన రహదారికి అడ్డంగా పెద్ద చెట్టు పడడంతో వాహనాలు, ప్రయాణికులకు ఇబ్బంది జరగకూడదని గ్రామ పంచాయతీ సిబ్బందితో ట్రాక్టర్ ద్వారా చెట్టును సర్పంచ్ చల్ల సమ్మిరెడ్డి తొలగించే విధంగా చర్యలు చేపట్టారు, ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సెక్రెటరీ చల్లూరి ఇందిరా,కరొబారు జిముడ రాజబాపు, గ్రామ పంచాయతీ సిబ్బంది గోగుల స్వామి,సోన్నారి రాజయ్య పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీ వారాహి సహిత ఉన్మత్త భైరవ స్వామివార్ల కళ్యాణ మహోత్సవం



హనుమకొండ, జూలై 23 (వుదయం ప్రతినిధి) : న్యూ శాంపేట్ నుండి పద్మాక్షి రోడ్డులోని మారుతి హిల్స్ కాలనీలో వేంచేసియున్న శ్రీ వారాహి సహిత ఉన్మత్త భైరవ ఆలయంలో శ్రీ వారాహి మాత, భైరవ స్వాముల కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది.

?ఆషాఢ మాస గుప్త నవరాత్రుల శుభ సందర్భాన్ని పురస్కరించుకుని, తొమ్మిది రోజుల పాటు కళ్యాణ మహోత్సవాలను నిర్వహించడం ఆనవాయితీగా వస్తోందని ప్రముఖ పండితులు బెజ్జంకి మహేష్ గారు, ఆలయ అర్చకులు వీరభద్రనాథ్ గారు తెలిపారు. శాస్త్రోక్తంగా, సాంప్రదాయ బద్ధంగా నిర్వహించిన ఈ మహోత్సవంలో భక్తులు విశేష సంఖ్యలో పాల్గొని అమ్మవారిని, స్వామివారిని దర్శించుకున్నారు.

?ఈ సందర్భంగా పండితులు మాట్లాడుతూ... లోక కల్యాణం కొరకు, ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో నిండు నూరేళ్లు వర్ధిల్లాలని ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు తెలిపారు. అమ్మవారి దివ్య కృప భక్తులందరిపై ఎల్లవేళలా ఉండాలని ఆకాంక్షించారు.

?కళ్యాణ మహోత్సవం అనంతరం విచ్చేసిన భక్తులందరికీ అన్నప్రసాద వితరణ చేపట్టారు. పెద్ద ఎత్తున పాల్గొన్న భక్తులు స్వామి, అమ్మవార్ల తీర్థప్రసాదాలు స్వీకరించి తరించారు.

# పర్యావరణాన్ని పరిరక్షించడం ప్రజలందరి బాధ్యత

**రోళ్లకల్ లో ప్రతి ఇంటికి ఐదు పండ్ల పూల మొక్కల పంపిణీ.**
**గ్రామ సర్పంచ్ లునవత్ దేవి - మంగ్య నాయక్**





పర్వతగిరి , జులై 23 (వుదయం ప్రతినిధి):పర్యావరణాన్ని కాపాడుట ప్రజలందరి బాధ్యత అని గ్రామ సర్పంచ్ లునవత్ దేవి - మంగ్య నాయక్ గ్రామ ప్రజలకు తెలిపారు. పర్వతగిరి మండల కేంద్రంలో రోళ్లకల్ గ్రామపంచాయతీ కార్యాలయం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నర్సరీలోని పండ్ల పూల మొక్కలను ప్రతి ఇంటికి ఐదు చొప్పున గురువారం గ్రామస్తులకు పంపిణీ చేసినట్లు సర్పంచ్ తెలిపారు.

ఈ సందర్భంగా సర్పంచ్ దేవి - మంగ్య నాయక్ మాట్లాడుతూ మానవ మనుగడకు మొక్కలే జీవనాధారం అని తెలుపుతూ, గ్రామంలో ఇంటింటికి ఐదు మొక్కలను పంపిణీ చేసే కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు తెలుపుతూ, ప్రతి ఒక్కరు గ్రామపంచాయతీ నుంచి తీసుకువెళ్లిన పండ్ల పూల మొక్కలను కాపాడి వాటి ఫలాలను ఆయా ఇంటి వారు అందుకునే విధంగా మొక్కలను పెంచి పర్యావరణాన్ని కాపాడాలని గ్రామస్తులకు సర్పంచ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ప్రశాంత్ ,కార్యదర్శి సుమన్ , ఫీల్డ్ అసిస్టెంట్లు, గ్రామస్తులు, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నీటి సంరక్షణ చర్యలు చేపట్టాలి

**పర్వతగిరి ఎంపీడీవో శంకర్ నాయక్.**
**పర్యావరణాన్ని పరిరక్షించుకోవాలి**
**అనంతారం సర్పంచ్ తౌటి శ్రీలత**
**మహిళలు ఆస్తుల కల్పనకు కృషి చేయాలి.**
**సెర్ప్-డిఆర్డిఏ ఏ పి యం రాజీరు**







పర్వతగిరి జులై 23 (వుదయం ప్రతినిధి ):ఎల్ నినో ప్రభావంతో ఏర్పడిన వర్షాభావ పరిస్థితుల వలన ప్రతి ఒక్కరూ ఇంటింటికి ఇంకుడు గుంతలు, పంట పొలాల వద్ద (ఫాంఫండ్) పంట గుంటలను నిర్మించుకొని నీటి సంరక్షణ చర్యలు చేపట్టాలని పర్వతగిరి ఎంపీడీవో శంకర్ నాయక్ అన్నారు. గురువారం మండలంలోని అనంతారం గ్రామంలో సరస్వతి గ్రామైక్య సంఘం 20 వార్షిక మహాసభ సమావేశానికి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ముందుగా వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా గ్రామ సర్పంచ్ తౌటి శ్రీలతతో కలిసి మహిళలకు మొక్కలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ.. ఇంటింటికి ఇంకుడు గుంత, పంట పంటకు పంట కుంట, ఊరూరా ఊటకుంట అనే నినాదంతో ప్రభుత్వం జలసిరి కార్యక్రమాన్ని అమలు చేయడం జరుగుతుందని అందువలన ప్రతి ఒక్కరూ నీటి సంరక్షణ చర్యలు చేపట్టి భూగర్భ జలాలను పెంపొందించుకోవచ్చునని సూచించారు. నిర్దేశించిన గడువులో ప్రతి ఒక్కరు జలసిరి కార్యక్రమాలను విజయవంతంగా పూర్తి చేయుట కృషి చేయాలని కోరారు. సర్పంచ్ తౌటి శ్రీలత మాట్లాడుతూ... ప్రతి ఒక్కరు వ్యక్తిగత పరిశుభ్రత తో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని గ్రామ అభివృద్ధికి తోడ్పడాలన్నారు. పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆమె మహిళలను కోరారు. సెర్ప్-డిఆర్డిఏ ఏపీఎం రాజీర్ మాట్లాడుతూ... మహిళలు గ్రామైక్య సంఘం ద్వారా అందించే సేవలను వినియోగించుకొని ఆదాయ అభివృద్ధి కార్యక్రమాలను పెంపొందించుకొని ఆస్తుల కల్పన కృషి చేయాలని అన్నారు. ఈ సమావేశంలో సీసీ గోలి కొమురయ్య పంచాయితీ కార్యదర్శి +.కవిత వివో అధ్యక్షురాలు గొర్రె సుకన్య మాజీ మండల సమైక్య అధ్యక్షురాలు వార్డు సభ్యులు నాగమణి సిఆర్పి పంతంగి రజిత వివో ఏ మేకిరి రాజేశ్వరి ఫీల్డ్ అసిస్టెంట్ పేరువారం తిరుపతి వివో కార్యనిర్వహణ కమిటీ సభ్యులు. మహిళా సంఘాల ప్రతినిధులు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# నీట్ పేపర్ లీకేజీకి నిరసనగా కాంగ్రెస్ పార్టీ ఆందోళన

**మోదీ దిష్టిబొమ్మ దహనం..**



హసన్‌పర్తి, జూలై23 (వుదయం ప్రతినిధి): నీట్ పేపర్ లీకేజీని నిరసిస్తూ హనుమకొండ, కరీంనగర్ ప్రధాన రహదారిలోని హసన్‌పర్తి వద్ద కాంగ్రెస్ పార్టీ శ్రేణులు గురువారం ధర్నా నిర్వహించారు. విద్యార్థులకు సంఘీభావంగా చేపట్టిన ఈ ఆందోళనలో కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, డిసిసి అధ్యక్షుడు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి ఆదేశాల మేరకు హసన్‌పర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రేణికుంట్ల అశోక్, 65, 66వ డివిజన్ అధ్యక్షులు నేదునూరి సునీల్, గొర్రె కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ, నీట్ పేపర్ లీకేజీ పై ప్రధాని నరేంద్ర మోదీ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఘటనకు నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ పై దాడి అప్రజాస్వామికమని ఆరోపించారు. అనంతరం ప్రధాన రహదారిలో ప్రధాని నరేంద్ర మోదీ దిష్టిబొమ్మను దహనం చేశారు. విద్యార్థులకు జరిగిన అన్యాయం పై ప్రధాని బహిరంగంగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల పై దాడులకు పాల్పడిన వారి పై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. అంతేకాకుండా ధరల పెరుగుదల, రైతుల సమస్యల పై ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని విమర్శించారు. ప్రజలు ప్రశ్నిస్తే ప్రభుత్వం పోలీసులను ప్రయోగిస్తోందని ఆరోపించారు. ప్రశ్నించే గొంతులను అరెస్ట్ చేయవచ్చేమో కానీ ప్రజల ఆగ్రహాన్ని ఆపలేరని, యువత నిరసనలను లాఠీలతో అణచివేయలేరని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షుడు పోరెడ్డి మహేందర్ రెడ్డి, ఆత్మకూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తిరుపతి, జిల్లా సర్పంచుల ఫోరం అధ్యక్షుడు చల్లా రాకేష్ రెడ్డి, గ్రామ సర్పంచులు, వార్డు సభ్యులు, ప్రజాప్రతినిధులు, ఎస్సీ, బీసీ, మైనారిటీ నాయకులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# హాస్టళ్లలో విద్యార్థులకు వైద్య పరీక్షలు



## - 58 మందికి చికిత్స, మందుల పంపిణీ

**చర్ల,**
**జూలై 23:(వుదయం ప్రతినిధి)**

చర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పిహెచ్సి ) మెడికల్ ఆఫీసర్ డాక్టర్ హారిక ఆధ్వర్యంలో గురువారం ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్ కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం ఎస్టీ బాయ్స్ హాస్టళ్లను సందర్శించి విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు.ఈ సందర్భంగా మొత్తం 58 మంది విద్యార్థులకు స్వల్ప ఆరోగ్య సమస్యలను గుర్తించి తగిన చికిత్స అందించడంతో పాటు అవసరమైన మందులను పంపిణీ చేశారు. అనంతరం పాఠశాలలు, హాస్టళ్లలోని వంట గదులు, స్టోర్ రూమ్‌లు, ఆహార పదార్థాల నాణ్యతను పరిశీలించి, పరిశుభ్రత, ఆహార భద్రతపై సిబ్బందికి పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా డాక్టర్ హారిక మాట్లాడుతూ వర్షాకాలంలో డెంగ్యూ, మలేరియా వంటి సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున పాఠశాలలు, హాస్టళ్ల పరిసరాలను ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. ఎక్కడా నీరు నిల్వ ఉండకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని ఆమె సూచించారు.ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్ రామ్‌ప్రసాద్, హెల్త్ అసిస్టెంట్లు నరసింహారావు, ధర్మారావు, మిడ్ లెవల్ హెల్త్ ప్రొవైడర్లు గీత, తులసి, పాఠశాల ఉపాధ్యాయులు, హాస్టల్ నిర్వాహకులు పాల్గొన్నారు.

# చర్ల మండలంలో జడ్పీ సీఈఓ నాగలక్ష్మి పర్యటన




## - మొక్కలు నాటి అభివృద్ధి పనుల పరిశీలన

**చర్ల,**
**జూలై 23:(వుదయం ప్రతినిధి)**

జిల్లా పరిషత్ ప్రధాన కార్యనిర్వహణాధికారి (సీఈఓ) నాగలక్ష్మిగురువారం చర్ల మండలంలో పర్యటించి పలు గ్రామాల్లో చేపట్టిన అభివృద్ధి పనులను పరిశీలించారు.ఈ సందర్భంగా దేవరపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని మామిడిగూడెం గ్రామంలో మొక్కలు నాటి హరితహారం కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం ఆర్. కొత్తగూడెం గ్రామపంచాయతీలో నిర్మించిన డ్రెయిన్, సోక్‌పిట్ పనులను పరిశీలించడంతో పాటు ప్లాంటేషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామాల్లో పారిశుద్ధ్యం, పచ్చదనం పెంపునకు అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని ఆమె సూచించారు.ఈ కార్యక్రమంలో దేవరపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్, ఎంపీడీవో ఈదయ్య, ఎంపీవో మూర్తి, పీఆర్ఏఈ వాసుదేవ్, ఏపీవో సాంబశివరావు, ఏపీఎం లక్ష్మీదుర్గతో పాటు గ్రామపంచాయతీ సిబ్బంది, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# దేశంలోనే ప్రత్యేకం కోదాడ పశువైద్యశాల



**కోదాడ**
**జూలై 23(వుదయం)**

కోదాడ ప్రాంతీయ పశువైద్యశాలలో అసిస్టెంట్ డైరెక్టర్ డా. పి. పెంటయ్య ఆధ్వర్యంలో అందిస్తున్న సేవలను జాతీయ మాంసం పరిశోధనా కేంద్రం (ఎన్ఆర్‌సీఎం) డైరెక్టర్ డా. బి. బార్బుద్దే ప్రశంసించారు. పశు ఔషధ బ్యాంక్ ద్వారా రైతులకు రూ.15 కోట్లకు పైగా అదనపు ప్రయోజనం చేకూర్చడం దేశంలోనే అరుదైన కార్యక్రమమని పేర్కొన్నారు. కనీస వసతులతోనే క్లిష్ట శస్త్రచికిత్సలు ఉచితంగా నిర్వహిస్తూ పశుపోషకులకు సేవలందించడం అభినందనీయమన్నారు. పశుగ్రాస బ్యాంక్ ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపితే సహకరిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో జిల్లా పశుసంవర్ధక అధికారి డా. బోడేపూడి శ్రీనివాసరావు, శాస్త్రవేత్తలు డా. పి. బస్వారెడ్డి, డా. దీపక్ రావుల్, డా. సిరిపురపు సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# పేద విద్యార్థులకు రూ.లక్ష స్కాలర్‌షిప్‌లు

**కోదాడ**
**జూలై 23(వుదయం)**

కాకతీయ సేవా సమితి ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలల్లో చదివి ప్రతిభ కనబరిచిన పేద విద్యార్థులకు రూ.లక్ష విలువైన స్కాలర్‌షిప్‌లను అందజేశారు. మాజీ ఎమ్మెల్యే వీరేపల్లి లక్ష్మీనారాయణరావు సతీమణి సత్యవతి మూడో వర్ధంతి సందర్భంగా దుర్గాపురం వై జంక్షన్‌లోని కాకతీయ కళ్యాణ మండపంలో ఈ కార్యక్రమం అట్టడుగు వర్గాలకు సేవ చేయడమే సమితి లక్ష్యమని నిర్వాహకులు తెలిపారు. కళ్యాణ మండపం ద్వారా వచ్చే ఆదాయాన్ని కూడా పేదల సంక్షేమానికే వినియోగిస్తామని ప్రకటించారు. కార్యక్రమంలో మాజీ డి సి సి బి చైర్మన్ ముత్తవరపు రంగారావు,జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు అన్ని పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు, పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు.

# ఫ్రీ ప్రైమరీ ఇన్స్ట్రక్టర్ ఉద్యోగాల నియామకంలో అక్రమాలు

- అర్హత లేని వారికి ఉద్యోగలిచ్చారు....
— విచారణ జరిపి న్యాయం చేయాలి
- దగ్గుబాటి సామ్రాజ్యం

**ఖమ్మం,**
**వుదయం బ్యూరో జూలై 23 :**




చింతకాని మండలం వందనం గ్రామంలో జరిగిన ఫ్రీ ప్రైమరీ ఇన్స్ట్రక్టర్ ఉద్యోగాల నియామక ప్రక్రియలో తనకు తీవ్ర అన్యాయం జరిగిందని ఆ గ్రామానికి చెందినాఫ్ దగ్గుబాటి సామ్రాజ్యం ఆవేదన వ్యక్తం చేశారు. అర్హతలు ఉన్నప్పటికీ తనను పక్కనపెట్టి, అర్హత లేని, తక్కువ అర్హతలు కలిగిన ఇతర వ్యక్తులకు ఉద్యోగాలు కట్టబెట్టారని ఆమె ఆరోపించారు. ఖమ్మం లోని ప్రెస్ క్లబ్ లో గురువారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో సామ్రాజ్యం మాట్లాడుతూ ఉద్యోగాల ఎంపిక విషయంలో గ్రామ అధికార పార్టీ నాయకులు, సంబంధిత ప్రభుత్వ అధికారులతో కుమ్మక్కై వ్యవహరించినట్లు అనుమానం వ్యక్తం చేశారు. ఇంటర్వ్యూ పేరుతో అభ్యర్థులను రోజుల తరబడి కాలయాపన చేయించి, చివరకు నిబంధనలకు అనుగుణంగా ఇంటర్వ్యూ కూడా నిర్వహించలేదని ఆరోపించారు. కేవలం ఒక నిమిషం పాటు ఇంటర్వ్యూ నిర్వహించి, అభ్యర్థుల అర్హతలు, విద్యార్హతలు, అనుభవాన్ని సరిగా పరిశీలించకుండా ఉద్యోగాలకు ఎలా ఎంపిక చేశారని ఆమె ప్రశ్నించారు. ఇంటర్మీడియట్ కనీస అర్హతగా ఉన్నప్పటికీ, దానికంటే ఎక్కువ విద్యార్హతలు కలిగిన అభ్యర్థులను పక్కనపెట్టి, స్థానిక నాయకులకు నచ్చిన వారికి ఇష్టారాజ్యంగా ఉద్యోగాలు కట్టబెట్టారని ఆరోపించారు. ఈ నియామకాల విషయంలో డబ్బులు చేతులు మారినట్లు తమకు అనుమానంగా ఉందన్నారు.ఉద్యోగాల నియామకానికి సంబంధించిన దరఖాస్తులు, అభ్యర్థుల అర్హతలు, ఇంటర్వ్యూ ప్రక్రియ, ఎంపిక జాబితా, అధికారుల పాత్రపై ఉన్నతాధికారులు సమగ్ర విచారణ జరపాలని ఆయన కోరారు. అక్రమాలు జరిగినట్లు తేలితే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకొని, అర్హత కలిగిన అభ్యర్థులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఈ వ్యవహారంపై సంబంధిత ప్రభుత్వ అధికారులు వెంటనే స్పందించి తగిన విచారణ జరపాలి. నాకు జరిగిన అన్యాయాన్ని సరిదిద్ది న్యాయం చేయాలి. ఉద్యోగాల ఎంపిక ప్రక్రియను పారదర్శకంగా మళ్లీ పరిశీలించాలి" అంటూ డిమాండ్ చేశారు....

# ఘనంగా భువనగిరి ఎంపీ చామల పుట్టినరోజు వేడుకలు...

**యదాద్రి భువనగిరి**



భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి జన్మదినం సందర్భంగా చామల కిరణ్ కుమార్ రెడ్డి ముఖ్య అనుచరులు , కాంగ్రెస్ పార్టీ నాయకులు అతహర్ అధ్వర్యంలో భువనగిరి జిల్లా కేంద్రంలోని రైతు బజారు ఎదురుగా బాబు జగజీవన్ రామ్ విగ్రహం వద్ద కేక్ కట్ చేసి అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా భువనగిరి మున్సిపల్ చైర్ పర్సన్ తంగెల్లపల్లి శ్రీవాణి రవి కుమార్, గ్రంథాలయ చైర్మన్ ఓవైస్ చీష్టి, పీసీసీ ప్రధాన కార్యదర్శి పోత్నాక్ ప్రమోద్ కుమార్, మాజీ మున్సిపల్ చైర్మన్ లు పోతంశెట్టి వెంకటేష్, బర్రె జహంగీర్, పీసీసీ డెలిగేట్ మెంబెర్ తంగేళ్లపల్లి రవి కుమార్ మాట్లాడుతూ జన నాయకుడిగా పేరొందిన ఎంపీ చామల సుఖ సంతోషాలతో ఉండాలని మరెన్నో ఉన్నత పదవులు పొందాలని తెలిపారు అదేవిదంగా దేశంలోనే ఒక మంచి పేరు సంపాదించుకున్న యువ నాయకుడు భువనగిరి ప్రజల ఎన్నో ఏళ్ల కల MMTS రైలు కొరకు పార్లమెంట్లో కొట్లాడి సాధించడం జరిగిందని ప్రస్తుతం అట్టి పనులు జరుగుతుండడం సంతోషకరమని అన్నారు. అంతే కాకుండా జాతీయ రహదారిలో అండర్పాస్ లు,రైల్వే అండర్ బ్రిడ్జ్ లు మంజూరు చేపించడమే కాకుండా కేంద్రం నుండి తెలంగాణకు రావలసిన నిధుల కొరకు పార్లమెంట్లో గలమెత్తి నిధులు సాదిస్తున్న ఏకైక ఎంపీ చామల అని కొనియాడారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలు చేరుకోవాలని కోరుకుంటున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మంగ ప్రవీణ్,జిల్లా ఎస్సి సెల్ అధ్యక్షులు కాకునూరి మహేందర్,డీసీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి మజహార్,కాంగ్రెస్ నాయకులు బెండె లాల్ రాజ్,రగుబాబు,షేఖ్ మజహార్ పాషా,రాజు,గుర్రాల శ్రీనివాస్,కృష్ణ యాదవ్, కైరంకొండ వెంకటేష్,కొత్త నర్సింహా స్వామీ,రాము,ఉపేందర్,షరీఫ్,శివ, అఖిల్, సామాజిక వేత్తలు బట్టు రామ్ చంద్రయ్య, బాలేశ్వర్ మరియు మాజీ కౌన్సిలర్లు, మాజీ ఎంపిటీసి లు నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యతో పాటు సంస్కారం ఉండాలి




## - కొమరం భీం విద్యార్థి నిలయానికి దాతల విరాళాలు

**చర్ల,**
**జూలై 23: (వుదయం ప్రతినిధి )**

విద్యతో పాటు సంస్కారం కూడా విద్యార్థుల జీవితంలో ఎంతో ముఖ్యమని వనవాసీ కళ్యాణ పరిషత్ ప్రాంత కోశాధికారి నరసింహారెడ్డి అన్నారు. చర్లలోని కొమరం భీం విద్యార్థి నిలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.చర్ల అటవీశాఖ కార్యాలయంలో సెక్షన్ అధికారిగా విధులు నిర్వహిస్తున్న ఇందుర్తి రాజేష్ సోదరుడు, అమెరికాలో సాఫ్ట్‌వేర్ ఉద్యోగులుగా ఉన్న ఎన్ఆర్ఐ దంపతులు ఇందుర్తి రాహుల్-సుధారాణి తమ రెండవ కుమారుడు శ్రేయాన్ భారసాల సందర్భంగా విద్యార్థి నిలయానికి సుమారు రూ.15 వేల విలువైన క్వింటా బియ్యం, స్కూల్ బ్యాగులు, వాటర్ బాటిల్స్, భోజన ప్లేట్లు అందజేయడంతో పాటు విద్యార్థులకు ఒక పూట భోజనాన్ని ఏర్పాటు చేశారు.కొమరం భీం విద్యార్థి నిలయ కార్యదర్శి జవ్వాది మురళీకృష్ణ అధ్యక్షతన జరిగిన సమావేశంలో నరసింహారెడ్డి మాట్లాడుతూ, వనవాసీ కళ్యాణ పరిషత్ ప్రభుత్వం నుంచి ఎలాంటి నిధులు స్వీకరించకుండా కేవలం దాతల సహకారంతో గిరిజన విద్యార్థులకు విద్యా, వైద్య రంగాల్లో సేవలందిస్తోందని తెలిపారు. దేశవ్యాప్తంగా గిరిజన విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన విద్యార్థి నిలయాలు వారి జీవితాల్లో వెలుగులు నింపుతున్నాయని చెప్పారు.గత ఏడాదిలోనే రాహుల్-సుధారాణి దంపతులు గ్రైండర్, మంచాలు, బియ్యం తదితర అవసరమైన వస్తువులు అందించడం అభినందనీయమని ఆయన కొనియాడారు.వనవాసీ ప్రాంత సంఘటన మంత్రి వేముక ఆంజనేయులు మాట్లాడుతూ, 1952లో ఉమ్మడి మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని జస్పూర్‌లో గిరిజన విద్యార్థుల అభ్యున్నతి కోసం వనవాసీ కళ్యాణ పరిషత్ ప్రారంభమై, దేశభక్తి కలిగిన లక్షలాది మంది విద్యార్థులను తీర్చిదిద్దిందని వివరించారు. అటవీశాఖ సెక్షన్ అధికారి ఇందుర్తి రాజేష్ మాట్లాడుతూ, కొమరం భీం విద్యార్థి నిలయంలో విద్యార్థుల క్రమశిక్షణ, వారు పఠించే సంస్కృత శ్లోకాలు తనను ఎంతో ఆకట్టుకున్నాయని తెలిపారు. ఈ క్రమశిక్షణను ఇతర విద్యార్థులు కూడా ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. తాము చదువుకునే రోజుల్లో ఎదుర్కొన్న కష్టాలు నేటి పేద విద్యార్థులకు రాకూడదనే ఉద్దేశంతో తమ కుటుంబం సహాయం చేస్తోందని చెప్పారు. విద్యార్థులు దాతల విశ్వాసాన్ని నిలబెట్టేలా పట్టుదలతో చదివి ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు.వనవాసీ ప్రాంత మహిళా సహ ప్రముఖ్ పెద్దాడ మాట్లాడుతూ, దాతలు అందిస్తున్న సహాయాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకుని ఉన్నత విద్యను అభ్యసించాలని సూచించారు. పేద విద్యార్థుల చదువులకు నిరంతరం అండగా నిలుస్తున్న దాతలకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో వనవాసీ జిల్లా సంఘటన కార్యదర్శి కోరం సూర్యనారాయణ, సహ కార్యదర్శి గోగికార్ రాంలక్ష్మణ్, కొమరం భీం విద్యార్థి నిలయ అధ్యక్షుడు తాటి పాపారావు, సహ కోశాధికారి వేములపల్లి ప్రవీణ్‌బాబు, సభ్యురాలు సుజాత, లవన్ కుమార్ రెడ్డి, నిలయ ప్రముఖ్ ఆకుల సాంబయ్య, శబరి బాలికా నిలయ ప్రముఖ్ వరలక్ష్మి, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ నాగేశ్వరరావు, ఆర్‌బీఎస్‌కే వైద్యురాలు డాక్టర్ స్ఫూర్తి, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# వరి వద్దు, ఆరు తడి పంటలే ముద్దు.

**మునగాల,**
**జూలై 23 (వుదయం):**



ఎల్‌నినో ప్రభావం కారణంగా ఈ ఏడాది వర్షపాతం తక్కువగా నమోదయ్యే అవకాశం ఉండటంతో రైతులు వరి సాగుకు బదులుగా తక్కువ నీరు అవసరమయ్యే ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయాలని వ్యవసాయ శాఖ అధికారులు సూచించారు.వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో మునగాల మండలంలోని ఆకుపాముల, కోదండరామాపురం, తాడువాయి, గణపవరం, కలకోవ, సీతానగరం గ్రామాల్లో రైతులకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ప్రస్తుతం ఎల్‌నినో ప్రభావంతోవర్షాలు ఆశించిన స్థాయిలో కురిసే అవకాశాలు తక్కువగా ఉన్నాయని, భూగర్భ జలాల మట్టాలు కూడా తగ్గుముఖం పట్టే పరిస్థితి ఉందని అధికారులు వివరించారు. ఇలాంటి పరిస్థితుల్లో అధిక నీరు అవసరమయ్యే వరి పంటను సాగు చేస్తే మధ్యలో నీటి కొరత ఏర్పడి పంట ఎండిపోయే ప్రమాదం ఉండటంతో రైతులు భారీ నష్టాలు చవిచూడాల్సి వస్తుందని హెచ్చరించారు. అందువల్ల వరి సాగును తగ్గించి, తక్కువ నీటితో అధిక దిగుబడి అందించే కందులు, మినుములు, పెసర్లు, బొబ్బర్లు, ఆముదం, ఉలవలు, కూరగాయలు, జొన్నలు, సజ్జలు వంటి ఆరుతడి పంటలను సాగు చేయాలని సూచించారు.అలాగే నీటి వనరులను పొదుపుగా వినియోగించుకోవడం ద్వారా భవిష్యత్తులో సాగునీటి సమస్యలను అధిగమించవచ్చని రైతులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి బి. రాజు, వ్యవసాయ విస్తరణ అధికారులు నాగు, సునీత, ఆయా గ్రామాల సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు,రైతులు పాల్గొన్నారు.

# ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యేలు

**అశ్వారావుపేట,**
**జూలై 23: (వుదయం ప్రతినిధి):**



తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి, బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ కేటీఆర్ జన్మదినాన్ని పురస్కరించుకుని ఈ నెల 24వ తేదీ సందర్భంగా డా. భూక్యా ఉదయ జ్యోతి, డా. భూక్యా ప్రసాద్ దంపతులు, కాసాని నాగ శేష పద్మ,కాసాని చంద్ర మోహన్ దంపతుల ఆధ్వర్యంలో అశ్వారావుపేట మండలం రెడ్డిగూడెం గ్రామంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని వైరా మాజీ ఎమ్మెల్యే చంద్రావతి , అశ్వారావుపేట మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు తో కలిసి బూర్గంపహాడ్, అశ్వారావుపేట మాజీ ఎమ్మెల్యే, తెలంగాణ రాష్ట్ర మాజీ తొలి ట్రైకార్ చైర్మన్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు తాటి వెంకటేశ్వర్లు ప్రారంభించారు. అనంతరం యంగ్ అండ్ డైనమిక్ లీడర్ కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన సందర్భంగా ముందస్తుగా జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి కేక్ కట్ చేశారు.. అనంతరం రోగులకు మెడిసిన్స్, మరియు పండ్లను అందజేశారు..ఈ సందర్భంగా తాటి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, ప్రజల ఆరోగ్య పరిరక్షణకు ఇటువంటి ఉచిత వైద్య శిబిరాలు ఎంతో ఉపయోగకరమని అన్నారు. రెడ్డిగూడెం గ్రామంతో పాటు పరిసర ప్రాంతాల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని పిలుపునిచ్చారు.అనంతరం కేక్ కట్ చేసి కేటీఆర్ ముందస్తు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించిన డా. భూక్యా ఉదయ జ్యోతి, డా. భూక్యా ప్రసాద్ దంపతులు, కాసాని నాగ శేష పద్మ - కాసాని చంద్ర మోహన్ దంపతులను అభినందించారు. ఈ కార్యక్రమంలో మహిపాల్, సీతారామస్వామి, రావు జోగేశ్వరరావు, జ్జూపల్లి రమణరావు, మోహన్ రెడ్డి, బిర్రం వెంకటేశ్వరరావు, సంక ప్రసాద్, చిన్నశెట్టి నరసింహం, చందా లక్ష్మీ నర్సయ్య, గూడవర్తి వెంకటేశ్వరరావు, మాజీ సర్పంచ్‌లు నారం రాజశేఖర్, సాధు జ్యోత్స్న, సత్యవరపు సంపూర్ణ, రఘురాం, ఆరేపల్లి గోవింద్, మోటూరి మోహన్, పానుగంటి లక్ష్మణరావు, రెడ్డిమల్ల నాగయ్య, బోలికొండ చెన్నారావు, ఉమ్మల శ్రీనివాస్ రెడ్డి, కునుసోత్ నవీన్, శ్రీను, అప్పారావు, ఏసు, గంగాధర్, తగరం హరి, అనిల్ తదితరులు పాల్గొన్నారు..

# అక్రమాలను అరెస్టులతో దాచలేరు... విద్యార్థుల వైపు కాంగ్రెస్ పార్టీ నిరంతరం పోరాడుతుంది ఎమ్మెల్యే జారే

**దమ్మపేట**
**జూలై 23. (వుదయం ప్రతినిధి ):**




దమ్మపేట మండల కేంద్రం వద్ద ప్రశ్నాపత్రాల లీకేజీలపై న్యాయమైన శాంతి యుత ఆందోళన వ్యక్తం చేస్తున్న విద్యార్థులపై కేంద్ర ప్రభుత్వం ప్రదర్శించిన అమానుష వైఖరిని నిరసిస్తూ నిర్వహించిన ఆందోళన కార్యక్రమంలో ఎమ్మెల్యే జారే ఆదినారాయణ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న పోటీ పరీక్షల్లో (నీట్ సహా) వరుసగా చోటుచేసుకుంటున్న ప్రశ్నాపత్రాల లీకేజీలతో కోట్లాది మంది నిరుద్యోగ యువత భవిష్యత్తు అనిశ్చితిలో పడిందని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఈ పరిస్థితులకు నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి శ్రీ ధర్మేంద్ర ప్రధాన్ గారు తక్షణమే తన పదవికి రాజీనామా చేయాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తోందన్నారు. ప్రశ్నాపత్రాల లీకేజీలకు వ్యతిరేకంగా శాంతియుతంగా నిరసన తెలుపుతున్న విద్యార్థులపై లాఠీఛార్జ్ చేయడం, వారి గొంతును అణచివేసే ప్రయత్నం చేయడం ప్రజాస్వామ్య విలువలకు తీవ్ర విరుద్ధమని ఆయన మండిపడ్డారు. నీట్ అక్రమాలను ప్రశ్నించిన కాంగ్రెస్ అగ్రనేతలు మల్లికార్జున ఖర్గే ని,రాహుల్ గాంధీ ని శ్రీమతి ప్రియాంక గాంధీ ని మరియు ఇతర నాయకులను అక్రమంగా అరెస్టు చేయడాన్ని ఖండిస్తూ దమ్మపేట వైస్సార్ విగ్రహం వద్ద పార్టీ శ్రేణులతో కలిసి నిరసన కార్యక్రమం చేపట్టారు.నిజాలను అరెస్టులతో దాచలేరని, విద్యార్థుల భవిష్యత్తు కోసం మరియు ప్రజాస్వామ్య రక్షణ కోసం కాంగ్రెస్ పార్టీ నిరంతరం పోరాడుతుందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కేక్కిరాల రమేష్ , యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు కాక రమేష్, స్థానిక సర్పంచ్ పగడాల రమాదేవి రాంబాబు , టౌన్ అధ్యక్షులు చిట్టిబాబు , జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు చీకటి శ్రీనివాసరావు , జిల్లా ప్రధాన కార్యదర్శి మద్దిశెట్టి సత్య ప్రసాద్ ,జిల్లా కాంగ్రెస్ మహిళా ప్రధాన కార్యదర్శి పొదిలి జ్యోతి , మహిళ బి బ్లాక్ అధ్యక్షులు సున్నం లక్ష్మి, సీనియర్ నాయకులు చిన్నంశెట్టి యుగంధర్ , రావు గంగాధర్ ,కేవీ సత్యనారాయణ , వాసం శ్రీను,సాయిల నరసింహారావు,రమేష్ నాయుడు,గోపి ,సర్పంచ్ లు భూషణం, శ్రీనివాసరావు , వెంకటేశ్వరరావు,జానకిరాం,గురు మూర్తి, గ్రామ శాఖ అధ్యక్షులు,సోషల్ మీడియా కన్వీనర్లు, వార్డు సభ్యులు, యువత, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు యువకులు పాల్గొన్నారు ....

# సకాలంలో సభ్యత్వాలు పూర్తి చేయాలి

## - డీడిఎం రవీందర్.

**చిలుకూరు**
**జూలై 23:( వుదయం )**




నాబార్డ్ సహకారంతో ఇంటిగ్రేటెడ్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ కోఆర్డినేషన్ లో చిలుకూరు మండల కేంద్రంలో కొత్తగా ఏర్పాటు చేస్తున్న భానుపురి డైరీ రైతు ఉత్పత్తిదారుల మ్యాక్స్ లిమిటెడ్ డైరెక్టర్ల సమావేశానికి నాబార్డ్ డిస్ట్రిక్ట్ డెవలప్మెంట్ మేనేజర్ సూర్యాపేట ( డిడిఎం ) రవీందర్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డైరీ మలోపేతానికి డైరెక్టర్లు రైతుల నుంచి సభ్యత్వాలు సేకరించి నాబార్డ్ నుండి వచ్చే నిధులు తో డైరీ డెవలప్మెంట్ కు డైరెక్టర్లు ప్రధాన పాత్ర పోషించాలాన్నారు. త్వరలో స్థానిక శాసన సభ్యురాలు పద్మావతి రెడ్డి తో త్వరలోనే ఆఫీస్ ఓపెనింగ్ కార్యక్రమం ఉంటుందని తెలిపారు. ఐ.ఆర్.డి.ఎస్ నిర్వాహకులు రమేష్ సీఈవో అఖిల్ తాత్కాలిక చైర్మన్ కొడారు రాము, డైరెక్టర్లు నెల్లూరి నాగేశ్వరావు, పులగం ప్రభాకర్,కందుకూరి కృష్ణమూర్తి, కోడారు రాంబాబు, ఉబ్బపల్లి మంగమ్మ మాతంగి వీరస్వామి రైతులు పాల్గొన్నారు.

# బీఎంఎస్ 72వ ఆవిర్భావ దినోత్సవం




**కోదాడ జూలై 23 (వుదయం)**

భారతీయ మజ్దూర్ సంఘ్ (బీఎంఎస్) 72వ ఆవిర్భావ దినోత్సవాన్ని గురువారం కోదాడ బస్టాండ్ ఎదురుగా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీఎంఎస్ జిల్లా కన్వీనర్ అనంతుల సతీష్ మాట్లాడుతూ సంఘటిత, అసంఘటిత రంగాల కార్మికుల సంక్షేమం కోసం బీఎంఎస్ నిరంతరం పనిచేస్తోందన్నారు. కార్మికుల హక్కుల పరిరక్షణ, మెరుగైన వేతన ఒప్పందాల సాధనలో బీఎంఎస్ కీలక పాత్ర పోషిస్తోందని తెలిపారు. కార్యక్రమంలో బీఎంఎస్ నాయకులు వీరబాబు, రాజేష్, వెంకన్న, శ్రీను, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# డబుల్ బెడ్‌రూమ్ పనులు వేగవంతం



**యదాద్రి భువనగిరి**

సింగన్నగూడెంలో డబుల్ బెడ్ రూమ్ గృహాల మౌలిక వసతుల పనులను వేగవంతంగా పూర్తి చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు అన్నారు. గురువారం భువనగిరి మున్సిపాలిటీ పరిధిలోని సింగన్నగూడెం 2బీహెచ్‌కే గృహ సముదాయంలో జరుగుతున్న మౌళిక వసతుల పనులను అదనపు కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా గృహాలలో కరెంటు, త్రాగునీరు, పెయింటింగ్, మౌళిక వసతుల పనుల పురోగతిని క్షుణ్ణంగా పరిశీలించి, పనులను వేగవంతం చేసి నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని సూచించారు.గృహాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు మిగిలిన మౌలిక సదుపాయాల పనులను పూర్తి చేసి లబ్ధిదారులకు అన్ని సౌకర్యాలు కల్పించేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో హౌసింగ్ సిబ్బంది,ఇంజినీరింగ్ అధికారులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి జన్మదిన వేడుకలు...




**యాదాద్రి భువనగిరి**

భువనగిరి మండలం పెంచికల్ పహాడ్ గ్రామంలో భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి గారి జన్మదిన వేడుకలు చామల యువసేన నాయకులు హీరే కార్ శ్రీను ఆధ్వర్యంలో భువనగిరి పార్లమెంట్ సభ్యులు టైగర్ చామల కిరణ్ కుమార్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు... అనంతరం కేక్ కట్ చేసి అంగన్వాడి కేంద్రంలో చిన్న పిల్లలకు పండ్లు, కేకు పంపిణీ చేశారు. ఎంపీ కిరణ్ కుమార్ రెడ్డి ఆయురారోగ్యాలతో. సుఖ సంతోషాలతో నిండు నూరేళ్లు జీవిస్తూ ప్రజలకు నిరంతరం సేవ చెయ్యాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పన్నాల మల్లికార్జున్ రెడ్డి , బోయిపల్లి అచ్చిరెడ్డి, గోపె ఎల్లయ్య, సుబ్బురు సిద్దేశ్, సిలువేరు శ్రీను, గోపి నరసింహ, ప్రవీణ్, నవీన్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ పార్టీ సస్పెండ్ చేయడాన్ని ఖండించిన అనంతుల రాము



**చిలుకూరు, జూలై 23: ( వుదయం )**

ఈనెల 21, వ తారీఖున సిపిఐ పార్టీ నుండి ఏఐవైఎఫ్, అధ్యక్ష పదవి నుండి, సస్పెండ్ చేస్తున్నట్టు సిపిఐ పార్టీ కార్యదర్శులు ప్రకటించిన దానిని గురువారం. అనంతుల రాము,దానిని తీవ్రంగా ఖండిస్తున్నానని తెలిపారు. దానికి ముందు 20వ, తారీకు నాడునే నేను సిపిఐ పార్టీకి,ఏఐవైఎఫ్, అధ్యక్ష పదవికి రాజీనామా చేస్తున్నట్టు తెలిపానని, దాని తర్వాత రోజు వారు నన్ను సస్పెండ్ చేస్తున్నట్లు ప్రకటించడం విడ్డూరంగా ఉందని దానిని నేను తీవ్రంగా ఖండిస్తున్నానని, నాపై ఉద్దేశపూర్వకంగానే ఇలా ప్రకటించారని, ఆయన ఆవేదన వ్యక్తం చేస్తున్నానని గురువారం పత్రిక ప్రకటనలో తెలియజేశారు.

# యువత వికాసానికి ఎన్‌సీసీ శిక్షణే బలమైన పునాది: జిల్లా కలెక్టర్ అంకిత్

**- 25 ఎన్‌సీసీ విభాగాలకు రూ.9 లక్షల విలువైన శిక్షణ సామగ్రి పంపిణీ**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలై 23 (వుదయం ప్రతినిధి)**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో యువతను క్రమశిక్షణ, దేశభక్తి, నాయకత్వ లక్షణాలు, సేవాభావంతో కూడిన ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడంలో జాతీయ విద్యార్థి దళం (ఎన్‌సీసీ) కీలక పాత్ర పోషిస్తోందని జిల్లా కలెక్టర్ అంకిత్ పేర్కొన్నారు. గురువారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలో నిర్వహించిన కార్యక్రమంలో కార్పొరేట్ సామాజిక బాధ్యత నిధుల ద్వారా ఎస్సెన్షియా అడ్వాన్స్‌డ్ సైన్సెస్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ జిల్లాలోని 25 ఎన్‌సీసీ విభాగాలకు రూ.9 లక్షల విలువైన శిక్షణ సామగ్రిని అందించింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆయా విభాగాలకు శిక్షణ సామగ్రిని పంపిణీ చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఎన్‌సీసీ ద్వారా విద్యార్థుల్లో క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, సమయపాలన, నాయకత్వ నైపుణ్యాలు, జాతీయ సమైక్యత భావన, సేవా దృక్పథం వంటి విలువలు పెంపొందుతాయని అన్నారు. వ్యక్తిత్వ వికాసం, శారీరక దృఢత్వం, సామాజిక బాధ్యత, దేశసేవ పట్ల అంకితభావాన్ని పెంపొందించడంలో ఎన్‌సీసీ శిక్షణ విశేషంగా దోహదపడుతుందని తెలిపారు. ఎన్‌సీసీ ద్వారా తీర్చిదిద్దబడిన యువత భవిష్యత్తులో వివిధ రంగాల్లో రాణిస్తూ దేశాభివృద్ధికి తమ వంతు సేవలు అందించాలని ఆకాంక్షించారు.ప్రకృతి వైపరీత్యాలు, అత్యవసర పరిస్థితులు, రక్తదాన శిబిరాలు, పర్యావరణ పరిరక్షణ, పారిశుద్ధ్య కార్యక్రమాలు, సామాజిక సేవా కార్యక్రమాల్లో ఎన్‌సీసీ కేడెట్లు ఎల్లప్పుడూ ముందుండి సేవలందించడం అభినందనీయమని కలెక్టర్ కొనియాడారు. జట్టు స్ఫూర్తి, క్రమశిక్షణ, సేవాభావం, నాయకత్వ లక్షణాలను పెంపొందించేందుకు ఎన్‌సీసీ అత్యుత్తమ వేదికగా నిలుస్తోందన్నారు.ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలకు కార్పొరేట్ సంస్థలు తమ సామాజిక బాధ్యత నిధుల ద్వారా సహకరించడం అభినందనీయమని కలెక్టర్ తెలిపారు. ఈ శిక్షణ సామగ్రి ఎన్‌సీసీ కేడెట్ల శిక్షణా ప్రమాణాలను మరింత మెరుగుపరచడంతో పాటు రాష్ట్ర, జాతీయ స్థాయి శిక్షణ శిబిరాలు, గణతంత్ర దినోత్సవ శిబిరాలు, ఇతర పోటీల్లో వారు మెరుగైన ప్రతిభ కనబర్చేందుకు దోహదపడుతుందని అన్నారు.ఈ సందర్భంగా జిల్లాలోని 25 ఎన్‌సీసీ విభాగాలకు 190 శిక్షణ తుపాకుల నమూనాలు, 130 దిక్సూచులు, 130 సేవా ప్రొట్రాక్టర్లు, 190 ఎన్‌సీసీ శిక్షణ పుస్తకాలు, 100 పోటీ పరీక్షల గ్రంథాలను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా క్రీడల శాఖ అధికారి పరంధామరెడ్డి, 11 తెలంగాణ బెటాలియన్‌కు చెందిన ఎన్‌సీసీ అధికారులు, జిల్లాలోని 25 ఎన్‌సీసీ విభాగాల అనుబంధ ఎన్‌సీసీ అధికారులు, 120 మంది ఎన్‌సీసీ కేడెట్లు, 7 డిగ్రీ కళాశాలలు, 18 పాఠశాలల ప్రతినిధులు పాల్గొన్నారు.

# దమ్ము చక్రాలతో ట్రాక్టర్లు రోడ్లపైకి రావొద్దు.



**- ప్రజా వినియోగం కోసం నిర్మించిన రోడ్లను కాపాడుకోవడం అందరి బాధ్యత. -**

**- ట్రాక్టర్ యజమానులు రైతులు జాగ్రత్తలు పాటించాలి.....**

**కోదాడ రూరల్ ఎస్సై యాకూబ్**

**కోదాడ జూలై 23(వుదయం)**

వ్యవసాయ పనుల నిమిత్తం ఇనుప దమ్ము చక్రాలు అమర్చిన ట్రాక్టర్లను ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రధాన రహదారులపైకి తీసుకురావద్దని కోదాడ రూరల్ ఎస్సై యాకూబ్ రైతులను, ట్రాక్టర్ యజమానులను కోరారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పొలం పనుల కోసం ట్రాక్టర్లకు దమ్ము చక్రాలను ఉపయోగించడం సహజమే అయినప్పటికీ, ఆ పనులు పూర్తి కాగానే వాటిని తొలగించి సాధారణ టైర్లతోనే రోడ్లపైకి రావాలని స్పష్టం చేశారు. ఇనుప చక్రాల రాపిడి వల్ల ప్రభుత్వాలు కోట్లాది రూపాయల ప్రజాధనంతో నిర్మించే తారు రోడ్లు తీవ్రంగా ధ్వంసమవుతున్నాయని అన్నారు. రహదారులు పాడైపోవడం వల్ల ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడటమే కాకుండా, ప్రమాదాలు జరిగి ప్రాణనష్టం సంభవించే అవకాశం ఉందని పేర్కొన్నారు. ప్రజల రవాణా సౌకర్యార్థం ఏర్పాటు చేసిన రోడ్లను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.

# ఎల్‌నినో ప్రభావం నేపథ్యంలో బోరు బావుల కింద వరి సాగుకు దూరంగా ఉండాలి: జిల్లా వ్యవసాయ శాఖ అధికారి బాబురావు

**- గణుగపాడులో రైతులకు ప్రత్యామ్నాయ పంటల సాగుపై అవగాహన కార్యక్రమం**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలై 23 (వుదయం ప్రతినిధి)**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, చెంద్రుగొండ మండలం గణుగపాడు గ్రామంలో గురువారం నిర్వహించిన రైతుల అవగాహన కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి బాబురావు పాల్గొని రైతులకు పలు సూచనలు చేశారు. ఎల్‌నినో ప్రభావం నేపథ్యంలో ఈ ఏడాది వర్షపాతం తగ్గే అవకాశం ఉన్నందున రైతులు బోరు బావుల కింద వరి సాగుకు దూరంగా ఉండి, తక్కువ నీటి వినియోగంతో సాగు చేయగల ప్రత్యామ్నాయ పంటలను ఎంచుకోవాలని ఆయన సూచించారుమండల వ్యవసాయ అధికారి (ఎంఏఓ) తో కలిసి నిర్వహించిన ఈ కార్యక్రమంలో బాబురావు రైతులతో ప్రత్యక్షంగా మాట్లాడారు. ఎల్‌నినో ప్రభావం వ్యవసాయంపై చూపే ప్రభావం, వర్షాభావ పరిస్థితుల్లో అనుసరించాల్సిన సాగు విధానాలు, పంటల వైవిధ్యీకరణ అవసరంపై రైతులకు వివరించారు.బోరు బావులపై ఆధారపడి వరి సాగు చేయడం వల్ల భూగర్భ జలాలపై తీవ్ర ఒత్తిడి ఏర్పడటంతో పాటు పంట నష్టపోయే ప్రమాదం ఉంటుందని ఆయన తెలిపారు. అందువల్ల రైతులు ఆయిల్ పామ్, పప్పుధాన్యాలు, కూరగాయలు, మొక్కజొన్న, జొన్న తదితర ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయడం ద్వారా తక్కువ నీటితో మెరుగైన దిగుబడులు సాధించి ఆదాయం పెంచుకోవచ్చని సూ చిం చా రు . అం దు బా టు లో ఉన్న నీటి వనరులను పొదుపుగా వినియోగిస్తూ శాస్త్రీయ సాగు విధానాలను అవలంబించాలని, వ్యవసాయ శాఖ అధికారుల సాంకేతిక సూచనలు, సలహాలను పాటించాలని రైతులకు సూచించారు. వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా పంటల ప్రణాళిక రూపొందించుకుంటే నష్టాలను తగ్గించుకోవడంతో పాటు స్థిరమైన ఆదాయం పొందే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు.అనంతరం రైతుల సమస్యలు, సందేహాలను తెలుసుకుని వాటికి తగిన సూచనలు, సలహాలు అందించారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖ అధికారులు, సిబ్బంది, గ్రామ రైతులు పాల్గొన్నారు.

# చలో బెంగళూరు: ఓబీసీ మహాసభ వాల్‌పోస్టర్ల ఆవిష్కరణ

**యాదాద్రి భువనగిరి జిల్లా. 23 జూలై 2026.**



దేశవ్యాప్తంగా జరిగే జాతి జనగణలో, బీసీ కులగలను చేపట్టాలని, బీసీ ఉద్యమాన్ని దేశవ్యాప్తంగా విస్తరించడంలో భాగంగా, బిసి రిజర్వేషన్ల అర్హతలు బీపీ మండల్ డే సందర్భంగా ఆగస్టు 7న బెంగళూరులో నిర్వహించే అఖిలభారత జాతీయ ఓబీసీ 11వ మహాసభ ను, బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ , పిలుపుమేరకు బెంగళూరు లో నిర్వహించే మహాసభకు యాదాద్రి భువనగిరి జిల్లా వ్యాప్తంగా బీసీలంతా పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని, బిసి సంక్షేమ సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ అధ్యక్షులు కొత్త నరసింహస్వామి ఆధ్వర్యంలో ఈరోజు భువనగిరి పట్టణంలోని, మున్సిపల్ చైర్ పర్సన్ తంగళ్ళపల్లి శ్రీవాణి రవికుమార్, ముఖ్యఅతిథిగా పాల్గొని చలో బెంగుళూరు ఓబిసి మహాసభ వాల్ పోస్టర్లను విడుదల చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు కుక్కదుగు సోమయ్య, మాజీ పిసిసి డెలిగేట్ తంగళ్ళపల్లి రవికుమార్,బీసీ సంఘం నియోజకవర్గ అధ్యక్షులు సాబన్కార్ వెంకటేష్ , భువనగిరి మండల అధ్యక్షులు జిన్న మల్లేష్ , కౌన్సిలర్లు పచ్చర్ల జగన్, చీమల రాజు యాదవ్, ఏలే శివ ,బెండే లాల్ రాజ్ , ,బర్రె కరుణాకర్,భువనగిరి వెంకటరమణ, చల్లగురుగుల రఘుబాబు, సాల్వేరూఉపేందర్, సిరికొండ శివకుమార్,కూర శివకుమార్, తదితర నాయకులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ సమస్యల నివారణకు ప్రత్యేక చర్యలు

**- కొత్త బస్టాండ్ పరిసరాలను పరిశీలించిన ఎస్పీ నరసింహ**

**సూర్యాపేట జులై 23; వుదయం ప్రతినిధి**




జిల్లా కేంద్రంలోని కొత్త బస్టాండ్ పరిసర ప్రాంతాల్లో వాహనాల రద్దీని నియంత్రిస్తూ, ట్రాఫిక్ సమస్యలను పూర్తిగా తొలగించడం* ద్వారా ప్రజలకు సౌకర్యవంతమైన ప్రయాణాన్ని కల్పించేందుకు పోలీసు శాఖ నిరంతరం కృషి చేస్తుందని జిల్లా పోలీస్ ఎస్పీ నరసింహ ఐపీఎస్ తెలిపారు.గురువారం సూర్యాపేట కొత్త బస్టాండ్, దాని పరిసర రోడ్లను స్థానిక పోలీస్ అధికారులు, ఆర్టీసీ అధికారులతో కలిసి ఎస్పీ స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ క్రమబద్ధీకరణ, ప్రయాణికుల భద్రతపై అధికారులకు పలు కీలక సూచనలు చేశారు.సాధారణ ప్రజలకు, వాహనదారులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా బస్టాండ్‌లోకి ఆర్టీసీ బస్సులు సజావుగా వచ్చి వెళ్లేలా ప్రత్యేక మార్గాలను (రూట్లను) ఏర్పాటు చేసుకోవాలని ఆర్టీసీ అధికారులకు సూచించారు.బస్టాండ్ చుట్టుపక్కల రోడ్లను ఆక్రమించి వ్యాపారాలు నిర్వహిస్తున్న వారు రోడ్లపైకి రాకుండా, తమ పరిధిలోనే వ్యాపారాలు చేసుకోవాలని, లేనిపక్షంలో కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. బస్టాండ్ జంక్షన్ వద్ద ట్రాఫిక్ జామ్ కాకుండా స్థానిక పోలీస్, ట్రాఫిక్ సిబ్బంది ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉంటూ పర్యవేక్షించాలని ఆదేశించారు. పొరుగు ప్రాంతాల నుండి వచ్చే ప్రయాణికులకు సూర్యాపేట పట్టణంలో ప్రయాణం సురక్షితంగా, సులభంగా ఉండేలా ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించి పోలీసు శాఖకు సహకరించాలని ఎస్పీ కోరారు.ఈ కార్యక్రమంలో స్థానిక ఇన్స్పెక్టర్ వెంకటయ్య, ట్రాఫిక్ ఎస్ఐ యాదవేందర్, ఆర్టీసీ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యం: ఆర్డీఓ శ్రీదేవి

**- చండూరు ఆర్డీఓ కార్యాలయంలో పలు శాఖల అధికారులతో సమీక్షా సమావేశం**

**చండూరు,జులై 23 (వుదయం):**



ప్రజా సమస్యల పరిష్కారానికి, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతీ ఒక్కరికీ అందేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని చండూరు ఆర్డీఓ శ్రీదేవి స్పష్టం చేశారు. నల్లగొండ జిల్లా చండూరు ఆర్డీఓ కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో ఆమె సుదీర్ఘ సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆర్డీఓ మాట్లాడుతూ.. నియోజకవర్గ పరిధిలో తాగునీటి సరఫరాకు ఎలాంటి అంతరాయం కలగకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. రాబోయే వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని వర్షపు నీటి సంరక్షణ చర్యలు చేపట్టాలని, వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని వేగవంతం చేయాలన్నారు. భూభారతి, సదాబైనామా దరఖాస్తుల పరిష్కారం, రీసర్వే ప్రక్రియ, గుడిసెల ధృవీకరణ మరియు ప్రజావాణి అర్జీలను ప్రాధాన్యతా క్రమంలో వేగంగా పూర్తి చేయాలని సూచించారు.అదేవిధంగా స్వచ్ఛ భారత్ మిషన్ (SBM), ఎన్ఎఫ్‌బీఎస్, ఎస్ఐఆర్ పనుల పురోగతిని అడిగి తెలుసుకున్నారు. వ్యవసాయం, ఉద్యానవన పంటల పురోగతిపై సమీక్షిస్తూ.. రైతుల సంక్షేమానికి ప్రాధాన్యమిస్తూ వీట భవనాలు, వ్యవసాయ గోదాంల నిర్మాణాలకు సంబంధించి ఎదురవుతున్న స్థలాల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో మునుగోడు ఏడీఏ, తహసీల్దార్లు, ఎంపీడీఓలు, వ్యవసాయ, ఉద్యానవన అధికారులు, ఎంపీఓలు, పంచాయతీరాజ్ డీఈ, ఏఈలు, మిషన్ భగీరథ డీఈ, ఏఈలు, ఏపీఓలు తదితరులు పాల్గొన్నారు.

# చండూరులో తీవ్ర విషాదం: కరెంట్ షాక్‌తో మెకానిక్ దుర్మరణం

**చండూరు, జూలై 23 (వుదయం):**

బోరుబావి మోటార్‌ను రిపేర్ చేసేందుకు వెళ్లిన ఒక మెకానిక్ విద్యుత్ షాక్‌కు గురై దుర్మరణం పాలైన ఘటన చండూరు మున్సిపాలిటీ పరిధిలోని 3వ వార్డు లకినేనిగూడెంలో చోటుచేసుకుంది.స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం... పుల్లెంల గ్రామానికి చెందిన బద్దుల స్వామి అనే వ్యక్తి తన బోరుబావి మోటార్ రిపేర్ కొరకు ట్రాక్టర్ ద్వారా తీసేందుకు ఏర్పాట్లు చేసుకున్నారు. ఈ పనుల కోసం వచ్చిన మెకానిక్ షేక్ సయ్యద్ (38, తండ్రి: మదర్ సాబ్) గురువారం ఉదయం మోటార్ తీస్తున్న క్రమంలో అనుకోకుండా ప్రమాదవశాత్తూ విద్యుత్ షాక్‌కు గురయ్యాడు. తీవ్రంగా గాయపడి కిందపడిపోయిన సయ్యద్‌ను గమనించిన స్థానికులు వెంటనే చికిత్స నిమిత్తం సమీప ఆసుపత్రికి తరలించారు. అయితే ఆసుపత్రికి చేరుకునేసరికి ఆయన అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు ధృవీకరించారు. కుటుంబానికి ఆధారంగా ఉన్న సయ్యద్ హఠాన్మరణంతో కుటుంబ సభ్యులు, బంధువులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. ఈ దారుణ



సంఘటనతో లకినేనిగూడెం, పుల్లెంల గ్రామాల్లో తీవ్ర విషాద ఛాయలు అలుముకున్నాయి.

# ఘనంగా BRS పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గారి 50వ జన్మదిన వేడుకలు

**నల్గొండ జిల్లా వుదయం వార్త ప్రతినిధి జూలై 23**

నల్గొండ పట్టణ కేంద్రంలోని ఐటి టవర్ ముందు కేటీఆర్ గారి 50వ జన్మదినం సందర్భంగా బిఆర్ఎస్వి ఆధ్వర్యంలో ఐటీ హబ్ నిర్మాత కేటీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేసి ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా బిఆర్ఎస్వి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొమ్మరబోయిన నాగార్జున ముదిరాజ్ మాట్లాడుతూ నల్లగొండ జిల్లా ప్రజల చిరకాల కోరిక అయినటువంటి ఐటి పార్కును బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నాటి ఐటీ మినిస్టర్ కేటిఆర్ శంకుస్థాపన చేసి ప్రారంభోత్సవం చేసి దాదాపు మూడు నాలుగువేల మంది నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పన కల్పించిన ఘనత కేటీఆర్కే దక్కిందని అన్నారు. అదేవిధంగా ఉమ్మడి నల్లగొండ జిల్లా అభివృద్ధి ప్రదాత జగదీశ్వర్ రెడ్డి నాయకత్వంలో అడగగానే కేటీఆర్ గారు అనేక నిధులు కేటాయించి నలగొండ జిల్లాని సుందరంగా అభివృద్ధి చేసి రాష్ట్రంలోనే నెంబర్ వన్ జిల్లాగా అభివృద్ధి పథంలో నడిపించిన ఘనత బిఆర్ఎస్ పార్టీది అన్నారు. మరి ముఖ్యంగా అనేక ప్రపంచ దిగ్గజ కంపెనీలను హైదరాబాద్కు తీసుకువచ్చి లక్షలాది మంది నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించిన ఘనత కేటీఆర్ ది అన్నారు. కానీ ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం కొత్త కంపెనీలను తీసుకురాకుండా ఉన్న ఉద్యోగాలను తీసివేసే ఘనత కాంగ్రెస్ పార్టీ సీఎం రేవంత్ రెడ్డి కే దక్కిందని అన్నారు. కేటీఆర్ గారు జీవితంలో మరిన్ని పదవులు చేపట్టి ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని భగవంతుని ప్రార్థిస్తూ ఆర్థిక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

ఈ కార్యక్రమంలోBRSV రాష్ట్ర కార్యదర్శి చల్లా కోటేష్ యాదవ్, నాయకులు కుంటిగొర్ల లింగయ్య యాదవ్, బకరం నరేందర్, సాగర్ల సైదులు, తిరుమలేష్, వంశీ, గణేష్,లోకేష్, జస్వంత్, అభిలాష్, అనురాగ్, అఖిల్, రామ్ చరణ్, శివ, సందీప్, వరుణ్, జీవన్, విగ్నేష్, ఉదయ్ శంకర్, అంజయ్య, చంటి, నాగయ్య, శీను, వెంకన్న, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ భగలాముఖి శక్తిపీఠంలో నవరాత్రుల్లో చివరి రోజు...




**శ్రీ కమలాత్మిక దేవత మహా పూజ....**
**శ్రీ భగలాముఖి ఉపాసకులు శాస్తుల వెంకటేశ్వర శర్మ....**

**వుదయం న్యూస్**
**శివ్వంపేట జులై 23...**

మెదక్ జిల్లా శివ్వంపేట మండల కేంద్రంలో కొలువుదీరిన శ్రీ భగలాముఖి శక్తిపీఠంలో ఆషాడ నవరాత్రుల్లో చివరి రోజు శ్రీ కమలాత్మిక దేవత మహా పూజ శ్రీ భగలాముఖి శక్తిపీఠం ఉపాసకులు చైర్మన్ ఫౌండర్ మహర్షి పండితులు శాసుల వెంకటేశ్వర శర్మ ఆధ్వర్యంలో నిర్వహించారు. అనంతరం బగలాముఖి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి. అనంతరం మహర్షి వేద పండితులు శాసుల వెంకటేశ్వర శర్మ మాట్లాడుతూ . శ్రీ కమలాత్మిక దేవి విశిష్టతను వారు వివరిస్తూ. అమ్మవారు లక్ష్మీస్వరూపిణి అని. అయినా ఈ మహా విద్యని ఉపాసిస్తే సకల విధ సంపదల్ని పుత్ర పౌత్ర అభివృద్ధిని. సుఖ సంతోషాన్ని సాధకుడికి శ్రీ కమలాత్మిక దేవి ప్రసాదిస్తుంది. తెల్లని నాలుగు ఏనుగులు నాలుగు దిక్కుల నుండి కలశములతో మాతకి అభిషేకం చేస్తూ ఉంటాయి. పద్మస్థిత అయినా జగన్మాత. నాలుగు చేతులతో ఒకటి వరద హస్తం. మరొకటి అభయహస్తం. మరో రెండు చేతుల్లో పద్మములు ధరించి ప్రకాశిస్తూ ఉంటుంది. ఉజ్వలమైన శిరస్సున కిరిటము ధరించి ఉంటుంది. ఈ దేవి పద్మము యందు ఆసీనురాలై ఉంటుంది. కమలాత్మిక దేవి సాధన వల్ల షట్ చక్ర వేదనం శీఘ్రముగా జరుగుతుంది. ఈమెని తాంత్రియ మహాలక్ష్మి అని కూడా పిలుస్తారు అంటే ఈమె లక్ష్మీదేవికి తాంత్రిక రూపం. అని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో భక్తులు ప్రముఖులు పాల్గొన్నారు.a

# ముఖ్యమంత్రి సహాయనిధి నిరు పేదలకు ప్రయోజనకరంగా ఉంది



**- కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత పులిమామిడి నవీన్ గుప్తా**

**చట్టం న్యూస్**
**శివ్వంపేట జులై 23.....**

రాష్ట్ర ముఖ్యమంత్రి సహాయ నిధి పథకం నిరుపేదలకు వరంగా ఉండటమే కాకుండా, ప్రయోజనకరంగా కూడా వారి కుటుంబాలకు అండగా నిలుస్తుందని మెదక్ జిల్లా శివ్వంపేట మండలం కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేత పులిమామిడి నవీన్ గుప్తా అన్నారు. శివ్వంపేట మండల కేంద్రానికి చెందిన ఈసారపు శోభన్ గౌడ్ అనారోగ్య కారణాల వల్ల ఆసుపత్రిలో చికిత్స పొందడం జరిగింది. ఈ విషయాన్ని కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేత పులిమామిడి గుప్తా నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి దృష్టికి తీసుకువెళ్లారు ఆవుల రాజిరెడ్డి. సహకారంతో ముఖ్యమంత్రి సహాయనిధి నుండి మంజూరైన 32 వేల రూపాయల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును బాధితులు ఇసారపు శోభన్ గౌడ్ కు పులిమామిడి గుప్త చేతుల మీదుగా బుధవారం నాడు అందజేయడం జరిగింది. పులి మామిడి నవీన్ గుప్తా మాట్లాడుతూ నర్సాపూర్ నియోజకవర్గ ప్రజల సంక్షేమం కోసం ఆవుల రాజిరెడ్డి రాత్రింబవళ్లు శ్రమిస్తున్నారని. తమ దృష్టికి వచ్చిన సమస్యలన్నింటినీ ఆవుల రాజిరెడ్డి రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారాన్ని కృషి చేస్తున్నారని ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు భావన గారి శ్రీనివాస్ . వారాల గణేష్. గడ్డమీది కృష్ణ.. నాయకులు ఈసారపు రాజు గౌడ్. వార్డు సభ్యులు కోలా కిషన్. నీరుడి ఆంజనేయులు. మహేష్ యాదవ్. వంజరి నాగభూషణం. తదితరులు ఉన్నారు.

# నాలుగు మండలాలకు నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత.....




**వుదయం న్యూస్**
**శివ్వంపేట జులై 23.....**

మెదక్ జిల్లా మనరాబాద్ 132 /11 కేవీ విద్యుత్ త్ సబ్స్టేషన్ పరిధిలో మరమతుల కారణంగా మనోరబాద్. తూప్రాన్. శివ్వంపేట. పాసాయిపేట. మండలాల్లో శుక్రవారం విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు విద్యుత్ శాఖ డి ఈ తెలిపారు. ఉదయం 10:30 నుండి. మధ్యాహ్నం ఒంటి గంట 30 నిమిషాల వరకు ఉంటుందని పేర్కొన్నారు.

# శ్రీ మైసమ్మ, శ్రీ దుర్గమ్మ తల్లుల పూజా మహోత్సవ ఆహ్వానం



కోహీర్ మండలం, సజ్జాపూర్ గ్రామ సర్పంచ్ శ్రీమతి కె. పద్మావతి తమ కుటుంబ సమేతంగా గ్రామ దేవతలైన శ్రీ మైసమ్మ తల్లి మరియు శ్రీ దుర్గమ్మ తల్లికి మొక్కు తీర్చుకునేందుకు ప్రత్యేక పూజా కార్యక్రమం నిర్వహిస్తున్నారు.
తేదీ: ఆదివారం, 26 జూలై 2026
స్థలం: శ్రీ మైసమ్మ తల్లి, శ్రీ దుర్గమ్మ తల్లి గుడి ఆవరణం, సజ్జాపూర్
అమ్మవార్లకు ప్రత్యేక పూజలు, అలంకారాలు మరియు మధ్యాహ్నం భక్తులకు మహా అన్నదాన ప్రసాదం (భోజన వసతి) ఏర్పాటు చేయబడింది. గ్రామ ప్రజలు, బంధుమిత్రులు మరియు భక్తులందరూ విశేష సంఖ్యలో పాల్గొని, అమ్మవార్ల దివ్య ఆశీస్సులు పొంది, భోజన ప్రసాదాన్ని స్వీకరించి కార్యక్రమాన్ని జయప్రదం చేయాల్సిందిగా సర్పంచ్ శ్రీమతి కె. పద్మావతి సవినయంగా ఆహ్వానించారు .

# విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలి, ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచాలి,జిల్లా విద్యాశాఖాధికారి రమేష్ కుమార్



**తెల్కపల్లి/లింగాల**
**జులై 23 (వుదయం ప్రతినిధి)**

ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్యను అందించడంతో పాటు విద్యార్థుల సంఖ్యను పెంచేలా ఉపాధ్యాయుల ప్రధాన బాధ్యత అని, విద్యార్థుల్లో అభ్యాసన సామర్థ్యాలను పెంపొందించేలా బోధన సాగించాలని జిల్లా విద్యాశాఖాధికారి (డీఈఓ) రమేష్ కుమార్ ఉపాధ్యాయులకు సూచించారు. విద్యా ప్రమాణాల మెరుగుదలకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, అందుకు అనుగుణంగా ప్రతి ఉపాధ్యాయుడు అంకితభావంతో పనిచేయాలని ఆయన అన్నారు. గురువారం డీఈఓ రమేష్ కుమార్ నాగర్‌కర్నూల్ జిల్లాలోని తెల్కపల్లి, లింగాల మండలాల్లోని పలు ప్రభుత్వ పాఠశాలలను ఆకస్మికంగా సందర్శించి విద్యా బోధన, పాఠశాల నిర్వహణ, విద్యార్థుల అభ్యాసన స్థాయిలు, హాజరు, మౌలిక సదుపాయాలు, మధ్యాహ్న భోజన పథకం అమలు తదితర అంశాలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు నిర్వహిస్తున్న తరగతులను ప్రత్యక్షంగా వీక్షించి, విద్యార్థులతో మాట్లాడి వారి అభ్యాసన సామర్థ్యాలను పరీక్షించారు.తెల్కపల్లి మండలంలోని గౌరెడ్డిపల్లి ఎంపీపీఎస్‌తో పాటు లింగాల మండలంలోని మక్దూంపూర్ ఎంపీపీఎస్, కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం (కేజీబీవీ) లింగాల, అప్పాయిపల్లి ఎంపీయూపీఎస్ తదితర పాఠశాలలను ఆయన సందర్శించారు. ప్రతి పాఠశాలలో తరగతి గదులను పరిశీలించి బోధనా విధానాలపై ఉపాధ్యాయులకు అవసరమైన సూచనలు చేశారు. విద్యార్థులు పాఠ్యాంశాలను కేవలం చదవడం మాత్రమే కాకుండా అర్థం చేసుకొని ఆచరణలో వినియోగించే స్థాయికి చేరేలా బోధన ఉండాలని సూచించారు. పిల్లల్లో చదువుపై ఆసక్తి పెంచేందుకు వినూత్న బోధనా పద్ధతులను అవలంబించాలని, ప్రతి విద్యార్థి అభ్యాసన స్థాయిని నిరంతరం అంచనా వేస్తూ వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ అందించాలని ఉపాధ్యాయులకు సూచించారు. విద్యార్థుల హాజరు శాతాన్ని పెంచడంతో పాటు పాఠశాలల్లో పరిశుభ్రత, క్రమశిక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, ఆదేశించారు. లింగాల కేజీబీవీని సందర్శించిన డీఈఓ అక్కడి తరగతి బోధన, విద్యార్థినులకు కల్పిస్తున్న వసతి సదుపాయాలు, వంటశాల, భోజనశాల, తాగునీటి సౌకర్యం, పరిశుభ్రత తదితర అంశాలను పరిశీలించారు. అనంతరం విద్యార్థినులతో కలిసి మధ్యాహ్న భోజనం చేసి ఆహార నాణ్యతను స్వయంగా పరీక్షించారు. విద్యార్థినులతో మమేకమై వారి విద్యాభ్యాసం, వసతి, భోజనం, ఇతర సౌకర్యాలపై అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న అన్ని సౌకర్యాలను సద్వినియోగం చేసుకొని ఉన్నత లక్ష్యాలను సాధించాలని విద్యార్థినులకు సూచించారు.లింగాల మండలంలోని అప్పాయిపల్లి ఎంపీయూపీఎస్‌లో విద్యార్థుల నమోదు (ఎన్‌రోల్‌మెంట్) పెంపుతో పాటు నాణ్యమైన బోధన ద్వారా విద్యార్థుల్లో అభ్యాసన సామర్థ్యాలను మెరుగుపరుస్తున్న ఉపాధ్యాయులను డీఈఓ ప్రత్యేకంగా అభినందించారు. ఇదే స్ఫూర్తితో ప్రతి ప్రభుత్వ పాఠశాలలో విద్యా ప్రమాణాలను మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్లేందుకు కృషి చేయాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలలపై తల్లిదండ్రుల్లో విశ్వాసాన్ని పెంపొందించేలా నాణ్యమైన విద్యను అందించాల్సిన బాధ్యత ప్రతి ఉపాధ్యాయుడిపై ఉందని అన్నారు.ఈ ఆకస్మిక తనిఖీల ద్వారా పాఠశాలల పనితీరును నిరంతరం సమీక్షిస్తూ అవసరమైన మార్పులు చేపడతామని డీఈఓ తెలిపారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ప్రతి ఉపాధ్యాయుడు బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని, విద్యా ప్రమాణాల పెంపుదలలో రాజీ పడకూడదని స్పష్టం చేశారు.ఈ పాఠశాలల తనిఖీలలో జిల్లా విద్యాశాఖ కార్యాలయ సూపరింటెండెంట్ సుజాత, ఏఎంఓ కిరణ్ కుమార్ తదితరులు డీఈఓ వెంట పాల్గొన్నారు.


# పేట జిల్లా కబడ్డీ అసోసియేషన్ నూతన కమిటీ ఎంపిక



**నారాయణపేట**
**జూలై 23(వుదయం ప్రతినిధి)**

నారాయణపేట జిల్లా కబడ్డీ అసోసియేషన్ నూతన కమిటీని ఎంపిక చేశారు. తెలంగాణ కబడ్డీ అసోసియేషన్ వారి ఆదేశానుసారం నారాయణపేట జిల్లా కమిటీ అసోసియేషన్ ఎన్నిక గురువారం స్థానిక ఎస్ఆర్ గార్డెన్ లో నిర్వహించారు. జిల్లా కమిటీ ఎన్నిక రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ పరిశీలకులు ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. జిల్లా కమిటీ చైర్మన్ గా బికెఆర్ ఫౌండేషన్ బాలకృష్ణారెడ్డి, అధ్యక్షులుగా జి నాగేశ్వర్ రెడ్డి, కార్యదర్శిగా సి వెంకటప్ప ,కోశాధికారిగా కథలప్పలను ఎన్నుకున్నారు. జిల్లా అడ్ హక్ బాడీ చైర్మన్ కురుమూర్తి గౌడ్, కన్వీనర్ నర్సింలు ,అబ్జర్వర్ ఎస్ వెంకటేష్ ,రాష్ట్ర పరిశీలకులు యాదయ్య గౌడ్ ,ఉమామహేశ్వర్ రెడ్డి ,చంద్రశేఖర్ ,కురుమన్న, అబ్రహంలను ఎన్నుకున్నారు. ఈ కమిటీలో ఉపాధ్యక్షులుగా జి. ఆర్ రెడ్డి ఈదప్ప సూర్య ప్రకాష్ రెడ్డిలను ఎన్నుకున్నారు ఈ కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మన్ వార్ల విజయకుమార్, దామోదర్ రెడ్డి ,మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బండి వేణుగోపాల్, సతీష్ గౌడ్ ,బాలరాజు, శ్రీనివాసులు, పీడీలు నర్సింలు ,రత్తయ్య ,అనంతసేన, సాయినాథ్, రమణ, రవి ,రామకృష్ణారెడ్డి ,వేణుగోపాల్ ,మీనా కుమారి ,పర్వీన్ ,విష్ణు ,రేణుక ,భీమ్ రెడ్డి, రఘు, 9వ వార్డు కౌన్సిలర్ యు మహేష్, పళ్ళ రఘు, వెంకీ గౌడ్, కార్తీక్ లు హాజరు అయ్యారు.

# అగ్ర నేతల అరెస్టులపై ఆగ్రహం



**కల్వకుర్తి**
**జులై 23 (వుదయం ప్రతినిధి):**

ఢిల్లీలో కాంగ్రెస్ పార్టీ అగ్ర నేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ అరెస్టుపై కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఆగ్రహం వ్యక్తం చేశారు.నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి పట్టణంలో గురువారం అగ్రనేతల అరెస్టును ఖండిస్తూ, కేంద్ర ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలకు నిరసనగ పట్టణంలోని మహబూబ్‌నగర్ చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో డీసీసీ అధికార ప్రతినిధి శ్రీకాంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు, కల్వకుర్తి మండల సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు, నాగర్‌కర్నూల్ జిల్లా యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మామిళ్ళపల్లి వంశీ తదితరులు పాల్గొన్నారు.

# బాధితులకు తక్షణ న్యాయం అందించాలి




**సర్కిల్ ఆఫీస్‌ను తనిఖీ చేసిన ఎస్పీ డాక్టర్. సంగ్రామ్ సింగ్ జి పాటిల్**
**పెండింగ్ కేసులు, రౌడీషీటర్లపై ప్రత్యేక దృష్టి**

**నాగర్ కర్నూల్,**
**జులై 23 (వుదయం ప్రతినిధి) :**

వార్షిక తనిఖీలో భాగంగా జిల్లా ఎస్పీ డాక్టర్. సంగ్రామ్ సింగ్ జి పాటిల్ గురువారం నాగర్ కర్నూల్ సర్కిల్ ఆఫీస్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు.తొలుత సర్కిల్ కార్యాలయ పరిసరాలు, రికార్డుల నిర్వహణ, సిబ్బంది పనితీరును క్షుణ్ణంగా పరిశీలించారు. కార్యాలయం ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉండాలని, బాధితులు వచ్చినప్పుడు వారికి ప్రశాంతమైన వాతావరణం కల్పించాలని అధికారులకు సూచించారు. ఫిర్యాదుదారులకు సకాలంలో న్యాయం జరిగేలా ప్రతి ఫిర్యాదుపై తక్షణం స్పందించి, పారదర్శకంగా విచారణ జరపాలని ఆదేశించారు. క్రింది స్థాయి సిబ్బంది బాధితులతో మర్యాదగా మెలగాలని, వారికి అన్ని విధాలుగా సహాయం అందించాలని స్పష్టం చేశారు. స్థానిక రౌడీషీటర్లు, అనుమానితుల కదలికలపై నిరంతర నిఘా ఉంచాలని, వారి వివరాలను ఎప్పటికప్పుడు అప్డేట్ చేయాలని పోలీసులకు ఆదేశాలు జారీ చేశారు. కార్యాలయంలోని రిసెప్షన్, రైటర్ విభాగాల పనితీరును సమీక్షించి పలు సూచనలు చేశారు.అనంతరం సర్కిల్ పరిధిలో పెండింగ్‌లో ఉన్న కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఎలాంటి కేసు కూడా పెండింగ్‌లో ఉండకూడదని, సత్వర న్యాయం కోసం తగిన చర్యలు తీసుకోవాలని సర్కిల్ ఇన్స్పెక్టర్ అశోక్ రెడ్డిని ఆదేశించారు. సర్కిల్ ఆఫీస్ నిర్వహణ, రికార్డుల భద్రత, సిబ్బంది క్రమశిక్షణ పట్ల సంతృప్తి వ్యక్తం చేస్తూ సిబ్బందిని అభినందించారు.ఈ తనిఖీలో నాగర్‌కర్నూల్ డీఎస్పీ శ్రీనివాస్, సీఐ అశోక్ రెడ్డి, సర్కిల్ పరిధిలోని ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# చదువుల బడియా? చావో రేవో తేల్చుకునే అడవి బాటా?




**శవపరీక్ష... పసిపిల్లల కాళ్ల రక్తంతో ప్రభుత్వాల 'విద్యా' వికృత క్రీడ!**
**రోజుకు 10 కిలోమీటర్ల నరకయాతన.. ఉపాధ్యాయుల్లేక శవాల్లా మారిన తరగతి గదులు!**
**జోగులాంబ గద్వాల జిల్లా పెంచికలపాడు పసికూనల ఆక్రందనపై 'హైకోర్టు' విప్లవాత్మక జోక్యం చేసుకోవాలి!**

**గద్వాల**
**జూలై 23 (వుదయం బ్యూరో)**

దేశంలో విద్యా వ్యవస్థ వెలిగిపోతోందని మైకుల ముందు పలికే సుభాషితాలన్నీ గద్వాల జిల్లా మారుమూల గ్రామానికి వచ్చేసరికి పచ్చి అబద్ధాలుగా, నగ్న సత్యాలుగా తేలిపోతున్నాయి! రాజ్యాంగం ఇచ్చిన ఆర్టికల్ 21ఎ కింద విద్యా హక్కు చట్టం ( ఆర్.టిఈ2009) ఉందో లేదో తెలియని అంధకారంలో పెంచికలపాడు గ్రామం మగ్గిపోతోంది. పసిపిల్లలకు ఇంటి ముందే చదువు కొద్దీ కాళ్ల నొప్పులతో రోడ్డుపై నిలబెట్టి రాక్షస ఆనందం పొందుతోందినడక కాదు... నరక ప్రయాణం!గ్రామంలో ఉన్న ప్రభుత్వ పాఠశాల (యుపిఎస్) ఏడో తరగతితోనే ఊపిరి వదిలేసింది! ఆపై 8, 9, 10 తరగతులు చదవాలంటే పక్క ఊరైన అరగిద్ద జెడ్పిహెచ్ఎస్ పాఠశాలకు వెళ్లాల్సిందే. తీరా వెళ్లామంటే ఒక్క బస్సు లేదు, కనీస వాహన సౌకర్యం లేదు! పసిపిల్లలు ప్రతిరోజూ ఉదయం 5 కిలోమీటర్లు, సాయంత్రం 5 కిలోమీటర్లు—మొత్తం 10 కిలోమీటర్లు ముళ్లబాటలో సత్యపరీక్ష చేస్తున్నారు! భగభగ మండే వేసవి ఎండల్లో కాళ్లు కాలినా నడవాల్సిందే. కుండపోత వర్షంలో తడిసి ముద్దయినా అడుగు పడాల్సిందే..రోడ్డు ప్రమాదాలు, విషసర్పాల భయం వెంటాడుతున్నా ప్రాణాలు గుప్పిట్లో పెట్టుకుని సాగాల్సిందే.. చదువుకోవడానికి పోతున్నారో లేక శిక్ష అనుభవించడానికి పోతున్నారో అర్థం కాని స్థితిలో చిన్నారుల భవిష్యత్తు నలిగిపోతోంది. బడికి చేరేసరికే శరీరం సత్తువ కోల్పోతుంటే... ఇక వారు ఏకాగ్రతతో విజ్ఞానాన్ని ఎలా అబ్బించుకుంటారు? ఉపాధ్యాయులు లేని బడులు... విద్యా రంగానికి మచ్చ! ఇక ఉన్న పాఠశాలలో పరిస్థితి మరింత ఘోరం! తరగతి గదులు ఉన్నాయి కానీ బోధించే ఉపాధ్యాయులు లేరు. విద్యా ప్రమాణాలు పూర్తిగా అడుగంటిపోయాయి. ఖాళీలను భర్తీ చేయకుండా నాణ్యమైన విద్య అందిస్తున్నామని చెప్పుకోవడం సమాజాన్ని, రాజ్యాంగాన్ని 10వ తరగతి వరకు విస్తరించాలి, లేదంటే విద్యార్థుల కోసం ఉచిత రవాణా బస్సును తక్షణమే నడపాలి. టీచర్ల తక్షణ భర్తీ: విద్యా హక్కు చట్టం నిబంధనల ప్రకారం ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను యుద్ధపాతిపదికన భర్తీ చేయాలి. అధికారులపై చర్యలు: రాజ్యాంగబద్ధమైన ప్రాథమిక విద్యా హక్కును కాలరాసిన బాధ్యతారాహిత్య విద్యాశాఖ అధికారులపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలి.అక్షరం పసిపిల్లల రాజ్యాంగ హక్కు... పాలకులు వేసే బిచ్చం కాదు! పెంచికలపాడు పిల్లల కాళ్ల రక్తానికి, కళ్ల నీళ్లకు న్యాయస్థానంలోనే సమాధానం దక్కాలి!" బాధిత విద్యార్థులు, కన్నీటితో తల్లిదండ్రులు మరియు పెంచికలపాడు గ్రామ ప్రజలు

# సర్ లో బి ఎల్ ఏ ల పాత్ర కీలకం



*** అచ్చితపూర్ మొదటి స్థానం అన్నాసాగర్ రెండవ స్థానం జక్కపల్లి మూడో స్థానం**
*** తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి***

**యాలాల**
**జులై 22 వు దయం ప్రతినిధి :-**

సర్ కార్యక్రమంలో బియల్ ఏ పాత్ర కీలకమైందని తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం యాలాల మండల పరిధిలోని చెన్నారం గ్రామ సంఘంలోని అనిల్ గార్డెన్లో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి హాజరయ్యారు. సందర్భంగా ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామాల్లో జరుగుతున్న సర్ కార్యక్రమాన్ని బి ఎల్ ఏ లు సామర్థవంతంగా నిర్వహించాలని తెలిపారు. తాండూరు నియోజకవర్గంలో యాలాల మండలంలోని అచ్చుతాపురం గ్రామం మొదటి స్థలం విలువగా రెండవ స్థానం అన్న సాగర్ మూడవ స్థానం ఈ కార్యక్రమాన్ని కార్యకర్తలు అందరి సహకారంతో బియల్ ఏ సమర్థవంతంగా నిర్వహించాలని తెలిపారు. మరో 10 రోజులు బీయల్ ఏ లు సమర్థవంతంగా పనిచేసి ప్రతి ఓటరు నమోదయ్య విధంగా చూడాల్సిన బాధ్యత ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సామర్థవంతంగా పనిచేసిన బియల్ ఏ లకు సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో టీపీసీ సార్ కన్వీనర్ కోటం వినయ్ కుమార్ రెడ్డి, తాండూరు నియోజకవర్గ సర్ కన్వీనర్ కర్ణ పురుషోత్తం రావు. యాలాల మండలం కాంగ్రెస్ పార్టీ నాయకులు బి.అనిల్ కుమార్ గుప్తా యాలాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహిపాల్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు హనుమంతు, సత్యనారాయణ రెడ్డి, ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు

# మహిళల ఆర్థిక సాధికారతకు విలేజ్ ఆర్గనైజేషన్ భవనాలు కీలకం



**- అదనపు కలెక్టర్ బి. నర్సింగరావు**

**వడ్డేపల్లి**
**జూలై 23 (వుదయం ప్రతినిధి)**

మహిళల ఆర్థిక సాధికారత, స్వయం సహాయక సంఘాల బలోపేతానికి విలేజ్ ఆర్గనైజేషన్ భవనాలు కీలకమని బి.నర్సింగ రావు అన్నారు. గురువారం వడ్డేపల్లి మండలంలోని బుడమర్సు గ్రామంలో నూతనంగా నిర్మాణం పూర్తయిన విలేజ్ ఆర్గనైజేషన్ భవనాన్ని అదనపు కలెక్టర్ పరిశీలించారు. జిల్లాలోనే మొట్టమొదటిగా పూర్తయిన భవనాన్ని సందర్శించిన ఆయన భవన నిర్మాణ నాణ్యత, మౌలిక వసతులు, సమావేశ మందిరం,ఇతర సౌకర్యాలను క్షుణ్ణంగా పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, స్వయం సహాయక మహిళా సంఘాల బలోపేతానికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని, గ్రామీణ మహిళల ఆర్థిక స్వావలంబన, నాయకత్వ వికాసం, సంఘాల సమావేశాలు, శిక్షణా కార్యక్రమాలు, పొదుపు-రుణాల నిర్వహణ, జీవనోపాధి కార్యకలాపాల ప్రణాళిక తదితర కార్యక్రమాలకు ఈ విలేజ్ ఆర్గనైజేషన్ భవనం కేంద్రంగా ఉపయోగపడాలని అన్నారు. భవనాన్ని ఎల్లప్పుడూ పరిశుభ్రంగా, సక్రమంగా నిర్వహిస్తూ ప్రభుత్వ ఆస్తిగా సంరక్షించాలని, మహిళా సంఘాల సభ్యులు భవనాన్ని పూర్తిస్థాయిలో వినియోగించుకొని గ్రామాభివృద్ధిలో భాగస్వాములు కావాలని సూచించారు. భవన నిర్వహణలో ఎటువంటి నిర్లక్ష్యం లేకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, గ్రామ పంచాయతీ ప్రతినిధులు, మహిళా సంఘాల సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# తపస్ ఆధ్వర్యంలో మహాధర్నా పోస్టర్ల ఆవిష్కరణ




పెద్దశంకరంపేట ,వుదయం :మెదక్ జిల్లా పెద్ద శంకరాపేట మండల కేంద్రంలో ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం ఆగస్టు 1న హైదరాబాద్‌లోని ఇంద్రపార్కు వద్ద తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ సొసైటీ (తపస్) ఆధ్వర్యంలో నిర్వహించనున్న మహాధర్నకు సంబంధించిన పోస్టర్లను గురువారం పెద్దశంకరంపేటలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తపస్ నాయకులు మాట్లాడుతూ, ఉపాధ్యాయుల న్యాయమైన డిమాండ్ల సాధన కోసం చేపడుతున్న మహాధర్నకు ఉపాధ్యాయులందరూ పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో తపస్ అధ్యక్షుడు సత్యకుమార్, కార్యదర్శి ప్రవీణ్ కుమార్, ఉపాధ్యక్షుడు నందయ్య, నాయకులు సచిన్, లక్ష్మణ్, జాదవ్‌తో పాటు పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దగ్ధం చేసిన బీజేపీ నాయకులు



మిరుదొడ్డి, జూలై 23 వుదయం : దేశ ఔన్నత్యాన్ని దెబ్బతీసే విధంగా కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ వ్యవహరిస్తున్నారని బీజేపీ నాయకులు తీవ్రంగా విమర్శించారు. సిద్దిపేట జిల్లా మిరుదొడ్డి మండల కేంద్రంలో గురువారం బీజేపీ నాయకులు రాహుల్ గాంధీ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,, కాంగ్రెస్ నాయకులకు పేపర్ లీకేజీపై మాట్లాడే హక్కు లేదన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలోనే పేపర్ లీకేజీ జరిగిందని, ముందు వాటి గురించి రాహుల్ గాంధీ మాట్లాడాలని డిమాండ్ చేశారు. బొద్దింకల పార్టీతో కలిసి కాంగ్రెస్ ఆడుతున్న డ్రామాలను దేశ ప్రజలు గ్రహిస్తున్నారని ఆరోపించారు. విద్యార్థులను అడ్డుపెట్టుకొని రాజకీయాలు చేసే పార్టీలకు ప్రజలు గుణపాఠం చెప్పాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు కానుగంటి శ్రీనివాస్, కరుణాకర్, రాజు, శ్రీనివాస్ రెడ్డి, స్వామి తదితరులు పాల్గొన్నారు.

## దుబ్బాక ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్‌కు ప్రతిష్ఠాత్మక "వైద్యరత్న నేషనల్ అవార్డు -- 2026"



దుబ్బాక, జూలై 23 వుదయం : "వైద్యో నారాయణో హరి" అనే నానుడికి నిజమైన అర్థాన్ని ఆచరణలో చూపిస్తూ ప్రజలకు అంకితభావంతో వైద్య సేవలు అందిస్తున్న సిద్దిపేట జిల్లా దుబ్బాక ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ హేమరాజ్ సింగ్ ప్రతిష్ఠాత్మక "వైద్యరత్న నేషనల్ అవార్డు -- 2026"కు ఎంపికయ్యారు. ఈ విషయాన్ని బహుజన సాహిత్య అకాడమీ (దీూూ) జాతీయ అవార్డు సెలెక్షన్ కమిటీ అధికారికంగా ప్రకటించింది. పేద, మధ్యతరగతి ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడంలో, ప్రభుత్వ ఆసుపత్రి సేవలను మెరుగుపరచడంలో డాక్టర్ హేమరాజ్ సింగ్ చేసిన విశేష సేవలకు గుర్తింపుగా ఈ అవార్డు లభించింది. ఆయన ఎంపిక పట్ల జిల్లా ప్రజలు, వైద్య సిబ్బంది హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# విద్యార్థులు, యువజనలపై పోలీసుల అమానుష దాడి అన్యాయం

●నీట్ పేపర్ లీక్ కు బాధ్యత వహించి కేంద్ర విద్యామంత్రి రాజీనామా చేయాలి,

● సామాజిక ఉద్యమకారుడు సోనం వాంగ్చుక్ ను విడుదల చేయాలి : టి ఎస్ యు టి ఎఫ్ నారాయణఖేడ్




నారాయణఖేడ్ జులై 23 (వుదయం)నీట్, యూజీసీ నెట్ పరీక్షల పేపర్ లీక్ కు పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలి, దీనికి నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలి అనే డిమాండ్లతో గత 25 రోజులుగా ఢిల్లీ నగరంలో ఉద్యమం చేస్తున్న విద్యార్థులు, యువజనులకు మద్దతుగా, విద్యార్థులపై జరిగిన లాటి చార్జి, అమానుష దాడిని తీవ్రంగా ఖండిస్తూ, సామాజిక ఉద్యమకారుడు సైంటిస్ట్ మేధావి సోనమ్ వాంగ్చుక్ ను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఈరోజు నారాయణఖేడ్ పట్టణంలో టీఎస్ యుటిఎఫ్ ఆధ్వర్యంలో భారీ సంఘీభావ ర్యాలీ, నిరసన నిర్వహించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి వై.జ్ఞాన మంజరి, జిల్లా అధ్యక్షులు,ఉపాధ్యక్షులు కె .అశోక్,కాశీనాథ్ జాదవ్ మాట్లాడుతూ కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు విద్యారంగంపై నిర్లక్ష్య వైఖరితో ఉన్నాయని, ప్రభుత్వ విద్యారంగాన్ని పూర్తిగా కార్పొటీకరణ, కాషాయీకరణ చేయడానికి ప్రయత్నిస్తున్నాయి. ఇలాంటి చర్యలు సరైనవి కావని పరీక్షలను అంగట్లో వ్యాపారంగా మారుస్తూ పేపర్ లీకేజీ, కుంభకోణాలు జరుగుతున్న పట్టించుకోవడం లేదని ఇలాంటి అప్రజాస్వామ్య విధానాలను టీఎస్ యుటిఎఫ్ తీవ్రంగా ఖండిస్తున్నదని, ప్రశ్నించే వారిపై కేసులు మోపడం, అరెస్టులు చేసి వేధించడం పరిపాటిగా మారిందని విద్యార్థులపై కర్కశంగా లాఠీచార్జ్ చేయించి ఉద్యమాన్ని అణిచివేయాలని చూస్తుండడం సరికాదని, దేశంలో ప్రజాస్వామ్యాన్ని నిలబెట్టుకోవడానికి, భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవడానికి యువత తండోపతండాలుగా కదిలి వచ్చి చలో సంసద్ కార్యక్రమంలో పాల్గొనడం అభినందనీయమని, దేశమంతటా యువత కదిలి ప్రభుత్వాల కార్పొరేట్ అనుకూల విధానాలను ఖండిస్తూ ఉద్యమానికి సంసిద్ధమవుతున్నారని ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి పేపర్ లీకేజీ పై నైతిక బాధ్యత వహించి విద్యామంత్రిని బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. అదేవిధంగా సామాజిక ఉద్యమకారుడు సోనం వాంగ్చుక్ ను విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రకార్యదర్శి జ్ఞాన మంజరి, జిల్లా అధ్యక్షులు అశోక్, జిల్లా ఉపాధ్యక్షులు కాశీనాథ్ జాదవ్ జిల్లా కార్యదర్శులు హరిసింగ్ నరేష్ ,మండల ప్రధాన కార్యదర్శి శ్రీరామ్ నాయక్ మండల కార్యవర్గ సభ్యులు యాదయ్య, గంగ మోహన్, రవి కుమార్, విష్ణు ,ప్రవీణ్, నందు కాంతయ్య, దత్తాత్రి, అరుణ, సుజాత, దివ్య,సబిత, జ్యోతి రాథోడ్ తదితరులు పాల్గొన్నారు.

# నకిలీ డిఎపి సూత్రదారులపైపిడి

- యాక్ట్ నమోదు చేయాలి
- రైతులతో రాజకీయం చేయొద్దు
- మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి
- కాంగ్రెస్ పాలనలో రైతు రాజ్యం కాదు, రాక్షస రాజ్యం




నాగర్ కర్నూల్, జులై 23 (వుదయం బ్యూరో) కాంగ్రెస్ ప్రభుత్వం తెచ్చిన కరువు, కొరత, నిర్లక్ష్యంతో రైతులు విలవిలలాడుతున్నారని బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతులను మోసం చేసిన దొంగలను స్థానిక ఎమ్మెల్యే కాపాడుతున్నారని ఆరోపించారు గురువారం నాడు. జిల్లా కేంద్రంలోని ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ150 రూపాయల విలువ చేసే నకిలీ ణూూ ని 1600 రూపాయలకు విక్రయించి, 1400 రూపాయల లాభం ఎవరి జేబులోకి పోయిందని ప్రశ్నించారు. స్థానిక ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ దేశ్‌ముఖ్‌లు చెప్పేది ఒకటి, చేసేది ఒకటిగా ఉందని మండిపడ్డారు.

వెంటనే మొక్కజొన్న కొనుగోళ్లలో, గన్నీ బ్యాగుల్లో, ట్రాన్స్‌పోర్ట్ డబ్బుల్లో, బిజినపల్లిలో దళారులు చేసిన మోసాలపై, నకిలీ ణూూ దళారులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రైతులతో కలిసి కలెక్టరేట్ ఎదుట వంట వార్పు చేసి పెద్దఎత్తున నిరసన చేపడతం రైతులను మోసం చేసిన దళారులను ప్రభుత్వం, స్థానిక ఎమ్మెల్యే ఎందుకు కాపాడుతున్నారని నిలదీశారు నకిలీ ణూూ, ఎరువుల కృత్రిమ కొరతకు అసలు బాధ్యులు ఎవరు?రైతులకు సకాలంలో ణూూ అందించి ఉంటే నకిలీ ఎరువుల దందాకు అవకాశం వచ్చేదా?"బొక్కలు వేయాలి" అని చెప్పిన ఎమ్మెల్యే ఇప్పటివరకు మోసగాళ్లపై ఎందుకు చర్యలు తీసుకోలేదు నకిలీ ఎరువులతో మోసపోయిన రైతులకు న్యాయం ఎప్పుడు జరుగుతుంది నకిలీ ఎరువుల సొమ్ము ఎవరి ఖాతాలోకి వెళ్తుందిప్రశ్నించే వారిపై కేసులు పెట్టడం కాదు, రైతులను మోసం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ధాన్యం కొనుగోళ్లలో అవినీతిస్థానిక ఎమ్మెల్యేకు వ్యవసాయ రంగంపై కనీస అవగాహన లేదని, దీూ ప్రభుత్వ హయాంలో రైతు రాజ్యం నడిస్తే, ఇప్పుడు కాంగ్రెస్ పాలనలో రాక్షస రాజ్యం నడుస్తోందని విమర్శించారు.నాగర్‌కర్నూల్ నియోజకవర్గంలో 1,04,263.29 ఎకరాల్లో మొక్కజొన్న సాగు జరిగిందని, ఎకరాకు 40 క్వింటాళ్ల చొప్పున 40 లక్షల క్వింటాళ్ల ఉత్పత్తి అయిందని తెలిపారు. దీనికి 80 లక్షల గన్నీ బ్యాగులు అవసరమైనా ప్రభుత్వం 20 లక్షలే ఇచ్చి కృత్రిమ కొరత సృష్టించిందని ఆరోపించారు.ఈ కొరతను ఆసరాగా చేసుకుని కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్యే అండతో గన్నీ బ్యాగులను బ్లాక్‌లో విక్రయిస్తూ ఒక్కో బ్యాగుపై 5 నుంచి 15 రూపాయలు అక్రమంగా వసూలు చేశారన్నారు. ప్రభుత్వం గన్నీ బ్యాగుకు 22.11 రూపాయలు జమ చేస్తామన్నా ఒక్క రైతు ఖాతాలోనూ పడలేదని, ఆ నిధులు ఎక్కడికి వెళ్లాయో చెప్పాలని డిమాండ్ చేశారు.== టాక్స్ పేరుతో ఒక్కో సంచికి 35 నుంచి 50 రూపాయలు వసూలు చేసి 40 నుంచి 50 లక్షల వరకు అవినీతికి పాల్పడ్డారని ఆరోపించారు. ట్రాన్స్‌పోర్ట్ చార్జీలు, వడ్లలో కిలోల కోతపై కూడా అధికారులు, ప్రజాప్రతినిధులు కుమ్మక్కయ్యారని విమర్శించారు.బిజినపల్లిలో ప్రైవేట్ ముఠా రైతుల మొక్కజొన్నలు కొని డబ్బులు ఎగ్గొట్టినా చర్యలు లేవని, "నా పక్కన ఎవరైనా అవినీతి చేస్తే చర్యలు తీసుకుంటా" అన్న ఎమ్మెల్యే మాటలు గాల్లో కలిసిపోయాయన్నారు. కృష్ణా జలాలపై కాంగ్రెస్ విఫలంతెలంగాణ నీళ్లను కాపాడాల్సిన ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్‌కు కాపలాదారుగా మారిందని మండిపడ్డారు. 2026 జనవరి 28న ఇరిగేషన్ శాఖే ఏపీ 664 ఎీజ లు వాడిందని లేఖ రాసినా జవీ రేవంత్ రెడ్డి నోరు మెదపలేదన్నారు. 66:34 ఒప్పందాన్ని ఉల్లంఘించి ఏపీ 80% నీళ్లు వాడుతుంటే, తెలంగాణకు రావాల్సిన 34% లో 22% మాత్రమే వినియోగించడం చేతగానితనమన్నారు. 2025–26 లో తెలంగాణకు రావాల్సిన 174 ఎీజ లను చంద్రబాబుకు గురుదక్షిణగా అప్పగించారని ఆరోపించారు.నాగర్ కర్నూల్ జిల్లాలో నార్లు పోసిన తర్వాత కల్వకుర్తి ఆయకట్టుకు క్రాప్ హాలిడే ప్రకటించడం రైతులను మోసం చేయడమేనన్నారు. ఫిబ్రవరిలో శ్రీశైలంలో 110 ఎీజ లు ఉండగా నార్లాపూర్ పంపులు ప్రారంభించి ఉంటే ఈ పరిస్థితి వచ్చేది కాదన్నారు.ఇప్పుడైనా వరద వస్తే వెంటనే నార్లాపూర్, కల్వకుర్తి లిఫ్ట్ పంపులు ప్రారంభించి రిజర్వాయర్లు నింపాలని, లేకుంటే బీఆర్ఎస్ ప్రజాక్షేత్రంలో నిలదీస్తుందని హెచ్చరించారు. ఈ విలేకరుల సమావేశంలో మాజీ జెడ్పిటిసి శ్రీశైలం, శ్రీనివాస్ గౌడ్, చంద్రశేఖర్ రెడ్డి, మాజీ గ్రంథాలయ చైర్మన్ హనుమంతరావు, మాజీ మార్కెట్ చైర్మన్ వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు

# నీట్ విద్యార్థులకు న్యాయం చేయాలి

బెజ్జంకిలో నల్ల బ్యాడ్జిలతో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ నిరసన-ర్యాలీ



బెజ్జంకి,జూలై 23 (వుదయం ప్రతినిధి)నీట్ పరీక్ష పేపర్ లీక్ వ్యవహారాన్ని ఖండిస్తూ, విద్యార్థులపై జరిగిన లాఠీచార్జ్,కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ అరెస్టును వ్యతిరేకిస్తూ సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం నల్ల బ్యాడ్జీలతో నిరసన ర్యాలీ నిర్వహించారు.ప్రభుత్వ జూనియర్ కళాశాల నుంచి అంబేద్కర్ చౌరస్తా వరకు చేపట్టిన ఈ ర్యాలీకి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు లింగాల శ్రీనివాస్ నాయకత్వం వహించారు.ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఒగ్గు దామోదర్ మాట్లాడుతూ, నీట్ పరీక్ష పేపర్ లీక్ వ్యవహారంలో కేంద్ర ప్రభుత్వం బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు.పేపర్ లీక్‌ను ఖండించిన విద్యార్థులపై లాఠీచార్జ్ చేయడం, వారికి మద్దతుగా వెళ్లిన ఏఐసీసీ అగ్రనేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీలను అరెస్టు చేయడం అప్రజాస్వామిక చర్యలని విమర్శించారు. నీట్ లీక్ కారణంగా అనేక మంది విద్యార్థుల భవిష్యత్తు దెబ్బతిందని, కేంద్ర ప్రభుత్వం వెంటనే బాధ్యులపై చర్యలు తీసుకోవాలని అన్నారు.

అలాగే,ప్రధాని నరేంద్ర మోదీ రాజీనామా చేయాలని, కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్పై కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. నీట్ విద్యార్థులకు వెంటనే న్యాయం చేయకపోతే, రాహుల్ గాంధీ పిలుపు మేరకు పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చిలువేరి శ్రీనివాస్ రెడ్డి, మాజీ మండల అధ్యక్షుడు ముక్కిస రత్నాకర్ రెడ్డి, జిల్లా కార్యదర్శి అక్కర్వేణి పోచయ్య, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు గూడెల్లి శ్రీకాంత్, సర్పంచ్‌లు పులి రమేష్, గండికోట సురేష్, జెట్టి రమేష్, నియోజకవర్గ యూత్ ప్రధాన కార్యదర్శి శరత్, మండల యూత్ అధ్యక్షుడు సందీప్, జెల్ల ప్రభాకర్, రావుల నర్సయ్య, వివిధ గ్రామాల కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# సిద్దిపేట ప్రెస్ క్లబ్‌లో టీజేఏ ఆవిర్భావ వేడుకలు ఘనంగా




వుదయం, సిద్దిపేట ప్రతినిధితెలంగాణ జర్నలిస్టు అసోసియేషన్ (టీజేఏ) 12వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని సిద్దిపేట జిల్లా ప్రెస్ క్లబ్‌లో గురువారం ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా టీజేఏ సభ్యులు కేక్ కట్ చేసి పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకుంటూ సంబరాలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా సీనియర్ జర్నలిస్టు కె. సత్యనారాయణ మాట్లాడుతూ, జర్నలిస్టులు సమాజానికి దిశానిర్దేశం చేసే బాధ్యతాయుతమైన వ్యక్తులుగా ఉండాలని అన్నారు. వాస్తవాలను నిష్పాక్షికంగా ప్రజలకు చేరవేస్తూ నిజాయితీతో విధులు నిర్వహించడం ప్రతి జర్నలిస్టు కర్తవ్యమని పేర్కొన్నారు. తెలంగాణ జర్నలిస్టు అసోసియేషన్ మరింత బలోపేతం కావడానికి సభ్యులందరూ ఐక్యంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.టీజేఏ వ్యవస్థాపకులు ఉప్పల లక్ష్మణ్, రాష్ట్ర అధ్యక్షుడు రమణరావు జర్నలిస్టుల సంక్షేమం, హక్కుల పరిరక్షణ కోసం చేస్తున్న కృషిని సభ్యులు కొనియాడుతూ వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రాణహిత పత్రిక ఎడిటర్ కె. సత్యనారాయణ, నీ మేలుకొలుపు పత్రిక ఎడిటర్ బి. లింగమూర్తి, సిద్దిపేట జిల్లా అక్రిడిటేషన్ కమిటీ సభ్యుడు వంగ రాజు, సీనియర్ జర్నలిస్టులు ఎస్. ఆంజనేయులు, సీహెచ్. మహేందర్, భాను ప్రకాష్, భాస్కర్ రెడ్డి, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

# గీతన్నల చైతన్య యాత్రకు సన్నద్ధం కావాలి



చండూరు, జూలై 23 (వుదయం): ఆగస్టు 2 నుంచి 18 వరకు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించే లి"అమరుల యాదిలో గీతన్నల చైతన్య బస్సు యాత్ర"లిను విజయవంతం చేయాలని కల్లుగీత కార్మిక సంఘం నాయకులు పిలుపునిచ్చారు. గురువారం చండూరులో మండల అధ్యక్షుడు తాందారి యాదయ్య అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో కేజీకేఎస్ జిల్లా అధ్యక్షుడు కొండా వెంకన్న ముఖ్య అతిథిగా పాల్గొని బస్సు యాత్ర పోస్టర్‌ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కల్లుగీత కార్మికుల హక్కుల కోసం పోరాడి అమరులైన నాయకుల స్ఫూర్తితో చేపడుతున్న ఈ చైతన్య యాత్ర మహబూబాబాద్ జిల్లా మానుకోట నుంచి ఆగస్టు 2న ప్రారంభమై రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో కొనసాగుతుందని తెలిపారు. నల్లగొండ జిల్లా కేంద్రంలోని టీఎన్‌జీవో భవన్‌లో ఆగస్టు 6న ఉదయం 11 గంటలకు జరిగే సభకు కల్లుగీత కార్మికులు, నాయకులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.సమావేశంలో సురుగాల యాదయ్య, మోగుదాల వెంకటేశం, నకరికంటి భిక్షమయ్య, చనగాని అంజయ్య, బొమ్మగోని అనంతరాములు, పాలకూరి నరసింహ, పాలకూరి రాములు, చనగాని యాదయ్య, చెనగాని వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## నీట్-2026 అవకతవకలపై కోదాడలో అఖిలపక్ష సమావేశం




కోదాడ, జూలై 23(వుదయం )నీట్-2026 పరీక్ష అవకతవకలు, ప్రశ్నాపత్రం లీకేజీ ఆరోపణలపై బీఆర్ఎస్వీ ఆధ్వర్యంలో కోదాడలో అఖిలపక్ష సమావేశం నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ మాట్లాడుతూ నీట్ వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

సమావేశంలో కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని, విద్యార్థులకు న్యాయం జరిగే వరకు అఖిలపక్ష పోరాటం కొనసాగుతుందని తీర్మానించారు. కాంగ్రెస్, సీపీఎం, సీపీఐ, పీడీఎస్‌యూ నాయకులు, విద్యార్థి సంఘాల ప్రతినిధులు, ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు.

# లింగ నిర్ధారణ పరీక్షల నిర్వహణపై కఠిన చర్యలు

-పి సి పి ఎన్ డి టి చట్టం ఉల్లంఘిస్తే క్రిమినల్ కేసులు నమోదు: డిఎంహెచ్వో డా. పి. వెంకట రమణ



సూర్యాపేట జులై 23 వుదయం ప్రతినిధిజిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ, సూర్యాపేటలి ఆధ్వర్యంలో జూలై 23, 2026 న జిల్లా స్థాయి సలహా కమిటీ సమావేశం (పి సి పి ఎన్ డి టి) జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ కార్యాలయంలో నిర్వహించబడింది.ఈ సందర్భంగా జిల్లాలో లింగ నిర్ధారణ పరీక్షలను నిర్వహించకుండా విస్తృత ప్రచార కార్యక్రమాలు నిర్వహించాలని మండల స్థాయిలో కూడా ఆదేశించారు. పి సి పి ఎన్ డి టి చట్టం ప్రకారం గర్భధారణకు ముందు మరియు గర్భధారణ సమయంలో లింగ నిర్ధారణ నిషిద్ధం అని స్పష్టం చేశారు. ఆడ శిశు హత్యలను నివారించడం, అల్ట్రాసౌండ్ కేంద్రాలు, జెనెటిక్ క్లినిక్‌లు, ఇమేజింగ్ సెంటర్లను నియంత్రించడం, బాలికల జనన నిష్పత్తిని మెరుగుపరచడం వంటి అవగాహన కార్యక్రమాలు క్షేత్ర స్థాయిలో సమర్థవంతంగా అమలు చేయాలని అధికారులకు సూచించారు.లింగ నిర్ధారణ పరీక్షలు ప్రోత్సహించిన జానయ్య, టేకుమట్ల, బతుక యాదగిరి, నెల్లిండ, భారత్, పెన్ పహాడ్ లకు క్రిమినల్ కేసులు నమోదు చేయటమైనదని జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి డిఎంహెచ్వో డా. పి. వెంకట రమణ తెలిపారు.

ఈ సమావేశంలో డా. చంద్ర శేఖర్, డా. వై. రాణి, డా. కోటి రత్నం, డా. ప్రసీద్, డా. నాజియా, డా. శ్రీశైలం, ఇరుగు కోటేశ్వరి, శ్రీ బాసిత్, శ్రీ సంజీవ్ రెడ్డి, ఉమా మహేశ్వరి, శ్రీ పి. సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## నెల రోజుల్లో బస్టాండ్ సమస్యలకు శాశ్వత పరిష్కారం

- ఎస్పీ నరసింహ ఆదేశాలు

సూర్యాపేట జులై 23; వుదయం ప్రతినిధిసూర్యాపేట ఆర్టీసీ బస్టాండ్‌లో ప్రయాణికులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా చర్యలు తీసుకోవాలనిలి జిల్లా ఎస్పీ నరసింహ అధికారులను ఆదేశించారు. ప్రయాణికుల భద్రత, ట్రాఫిక్ నిర్వహణ విషయంలో నిర్లక్ష్యాన్ని ఏమాత్రం సహించబోమని ఆయన స్పష్టం చేశారు.గురువారం సూర్యాపేట పట్టణ సీఐ వెంకటయ్య, ట్రాఫిక్ ఎస్ఐ యాదవేందర్ రెడ్డి, ఆర్టీసీ సీఐ సైదులు తదితర అధికారులతో కలిసి ఎస్పీ సూర్యాపేట ఆర్టీసీ బస్టాండ్‌ను పరిశీలించారు. బస్టాండ్‌లో బస్సుల రాకపోకల వల్ల తలెత్తుతున్న సమస్యలను ప్రత్యక్షంగా పరిశీలించి, ప్రయాణికులతో మాట్లాడి వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు.ఈ సందర్భంగా బస్టాండ్‌కు రెండు ప్రవేశ, నిష్క్రమణ మార్గాలు ఉండేలా చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రస్తుతం బస్సులు నేరుగా ప్రధాన రహదారిపైకి రావడం వల్ల రహదారిపై ప్రయాణించే వాహనదారులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేందుకు నెల రోజుల్లో అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ ప్రక్రియలో పోలీసు శాఖ పూర్తి సహకారం అందిస్తుందని, అయినప్పటికీ సమస్యలు పరిష్కారం కాకపోతే పోలీసు శాఖే స్వయంగా రంగంలోకి దిగి చర్యలు చేపడుతుందని ఎస్పీ హెచ్చరించారు.

# ఎల్ నినో ప్రభావం నేపథ్యంలో ఆరుతడి పంటలు సాగు చేయండి:

వ్యవసాయ అధికారి మల్లేశం



మిరుదొడ్డి, జులై 23 వుదయం : ఎల్ నినో ప్రభావాన్ని దృష్టిలో పెట్టుకొని రైతులు ఆరుతడి పంటలు సాగు చేసుకోవాలని వ్యవసాయ అధికారి మల్లేశం సూచించారు. సిద్దిపేట జిల్లా మిరుదొడ్డి మండలం లింగుపల్లి గ్రామంలో బుధవారం రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా పంటలు సాగు చేసుకోవాలని తెలిపారు. ఈ ఏడాది వర్షాలు తక్కువగా పడే అవకాశం ఉన్నందున ఆయిల్ ఫామ్, కందులు, పెసర్లు, మొక్కజొన్న వంటి ఆరుతడి పంటలు సాగు చేసుకోవడం మేలని సూచించారు. అనంతరం యూరియా వాడకాన్ని తగ్గించాలని రైతులకు సూచించారు. నానో యూరియా వినియోగంపై రైతులకు అవగాహన కల్పించారు. భూసారం పెంచే సేంద్రియ ఎరువులను పంటలకు వాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రమేష్, ఎంపీడీవో వినోద్ కుమార్, వివోఏ మహేష్, ఏఈఓ ప్రశాంత్ తో పాటు పలువురు రైతులు పాల్గొన్నారు.

# తెలంగాణలో రోడ్డు భద్రతకు కేంద్రం పెద్దపీట

**నిజామాబాద్ జగిత్యాల జిల్లాల్లో బ్లాక్ స్పాట్ల నివారణకు 1,023 కోట్ల రూపాయలు**
**లోక్ సభలో ఎంపీ అర్వింద్ ప్రశ్నకు మంత్రి గడ్కరీ సమాధానం...**



కోరుట్ల జులై 23 (వుదయం ప్రతినిధి) తెలంగాణ రాష్ట్రంలో జాతీయ రహదారులపై ప్రమాదాల నివారణకు కేంద్ర ప్రభుత్వం పటిష్టమైన చర్యలు చేపడుతోందని నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అర్వింద్ తెలిపారు రోడ్డు ప్రమాదాల బ్లాక్ స్పాట్ల నివారణ రహదారి భద్రతా చర్యలకు సంబంధించి తాను లోక్‌సభలో అడిగిన ప్రశ్నకు కేంద్ర రోడ్డు రవాణా జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ ఇచ్చిన సమాధానంలో కీలక వివరాలు వెల్లడయ్యాయని ఆయన తెలిపారు తెలంగాణలో గత కొన్నేళ్లలో ప్రమాదాల ఆధారంగా మొత్తం 1,513 యాక్సిడెంట్ బ్లాక్ స్పాట్లు గుర్తించగా వాటిలో 1,308 బ్లాక్ స్పాట్లకు సంబంధించిన శాశ్వత నివారణ చర్యలు పూర్తయ్యాయని కేంద్ర ప్రభుత్వం వెల్లడించిందని ఎంపీ అర్వింద్ తెలిపారు మరో 205 బ్లాక్ స్పాట్లలో శాశ్వత నివారణ చర్యలు వివిధ దశల్లో కొనసాగుతున్నాయని చెప్పారు నిజామాబాద్ పార్లమెంట్ పరిధిలో రోడ్డు భద్రతకు కట్టుబడి ఉన్నానినిజామాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ ప్రజలకు మెరుగైన రహదారులు సురక్షితమైన ప్రయాణం అందించడమే తన ప్రధాన లక్ష్యమని ఎంపీ అర్వింద్ అన్నారు ప్రమాదాలు ఎక్కువగా జరిగే ప్రాంతాలను గుర్తించి అక్కడ శాశ్వత పరిష్కారాలు చూపించేందుకు కేంద్ర ప్రభుత్వంతో నిరంతరం సమన్వయం చేస్తామని తెలిపారు నిజామాబాద్ జగిత్యాల జిల్లాల్లో జాతీయ రహదారుల అభివృద్ధి బ్లాక్ స్పాట్ల నివారణ వంతెనలు బైపాస్‌లు ఇతర రోడ్డు భద్రతా మౌలిక వసతుల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం సుమారు 1,023 కోట్ల రూపాయలు కేటాయించిందని ఎంపీ అర్వింద్ తెలిపారు ప్రజల ప్రాణాలను కాపాడటమే లక్ష్యంగా రోడ్డు భద్రతా పనులను మరింత వేగవంతం చేయడానికి కృషి చేస్తామని ఆయన స్పష్టం చేశారు

# వయోవృద్ధులపై తహసీల్దార్ దౌర్జన్యం...

**కౌన్సిలింగ్ కేంద్రం నుంచి గెంటివేత...**
**మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కు ఫిర్యాదు...**



జగిత్యాల జులై 23 (వుదయం ప్రతినిధి) పిల్లలను కని పెంచి వారు ప్రయోజకులుగా ఎదగాడనికి సర్వ శక్తులు దారబోసిన వృద్ధ తల్లిదండ్రులను పిల్లలే వారిని పోషించక నిత్యం వేధింపులకు గురి చేస్తున్నారు జిల్లాలో వృద్ధాప్యానికి చేరిన వారిని దూరం పెడుతున్న ఘటనలు వెలుగు చూస్తున్నాయి వీరంతా పలు రకాలుగా నిరాధరణకు శారీరక మానసిక వేధింపులకు గురవుతున్నారు ధీంతో జీవన చరమాంఖంలో వారికి సాయం చేయాలని ఆర్డీవో కార్యాలయం ఆవరణలో అప్పటి కలెక్టర్ శరత్ ఆదేశాల మేరకు 2016లో కూలిపోయిన రూం ను కొత్తగా నిర్మించుకొని సేవలు అందిస్తున్న సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా అధ్యక్షులు ప్రభుత్వ కమిటీ సభ్యులు అయిన రిటైర్డ్ తహసీల్దార్లు హరి అశోక్ కుమార్ పి హన్మంత్ రెడ్డి మాజీ మున్సిపల్ చైర్మన్ జీఆర్ దేశాయ్ రిటైర్డ్ జిల్లా కో ఆపరేటివ్ అధికారి బొల్లం విజయ్ రిటైర్డ్ మార్కెటింగ్ అధికారి గౌరిశెట్టి విశ్వనాథం రిటైర్డ్ ఆడిట్ అధికారి పబ్బా శివానందం జిల్లా రిటైర్డ్ నర్సింగ్ సుపరేండెంట్ కరుణ తదితరుల బృందాన్ని జిల్లాలోని భాధిత వృద్ధ తల్లిదండ్రులు ఆశ్రయిస్తున్నారు వారి కౌన్సిలింగ్ తో పలువురు స్పందిస్తుండగా వినని వారిపై ఆర్డీవో ల వద్ద వయోవృద్ధుల సంరక్షణ చట్టం కింద కేసులు దాఖలు చేయించి వారికి అండగా ఉంటూ ఆదుకుంటు భోజన సౌకర్యాలు కల్పిస్తున్నారు ఇంట్లో నుంచి వెళ్ళ గొట్టిన వృద్ధ తల్లిదండ్రులకు జిల్లా కమిటీ అధ్యక్షులు హరి అశోక్ కుమార్ తమ ఇంట్లోనే ఆశ్రయమిచ్చి తమ బృందంతో ఆ కొడుకుల ఇంటికి వెళ్లి కౌన్సిలింగ్ చేసి తమ తల్లిదండ్రులను చూసుకునేలా చెస్తున్నారు కాగా ఈ నెల 18 శనివారం జగిత్యాల అర్బన్ తహసీల్దార్ తన సిబ్బంది తో దౌర్జన్యంగా నెట్టి వేస్తు కౌన్సిలింగ్ కేంద్రం నుంచి సీనియర్ సిటిజన్స్ కమిటీ ప్రతినిధులను ధూషిస్తూ వెళ్లగొట్టి ఆకార్యాలయం పై ఉన్న తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ కౌన్సిలింగ్ కేంద్రం పేరును వారి అవగాహన బోర్డు లను తీసివేయించి కలర్ తో కౌన్సిలింగ్ కేంద్రం బోర్డును అ శారు మేము అప్పటి కలెక్టర్ శరత్ అనుమతి తో ఆర్డీవో కార్యాలయం ఆవరణలో కూలిపోయిన రూమ్ ను ఎమ్మెల్యే ఫండ్ 3 లక్షల రూపాయలు తమ సభ్యుల సమిష్టి ఫండ్ మరో 3 లక్షలు రూపాయలు ఖర్చు పెట్టి కొని నూతనంగా రూమ్ నిర్మాణం తధితర సౌకర్యాలు సమకూర్చుకున్నారు పూర్తి కాగా అప్పటి కలెక్టర్ తో ఎమ్మెల్యే తో ప్రారంభించిన సీనియర్ సిటిజన్స్ కౌన్సిలింగ్ కేంద్రంలో వృద్ధులకు నిస్వార్ధంగా అహర్నిశలు సేవలు అందిస్తున్న మా సీనియర్ సిటిజన్స్ కమిటీ ప్రతినిధులపై దౌర్జన్యం చేస్తు బయటకు వెళ్ళాగొట్టిన తహసీల్దార్ పై మానవ హక్కుల కమిటీకి సైతం ఫిర్యాదు చేయాలని మా మా కమిటీ సభ్యులు నిర్ణయం తీసుకున్నారని సంబందించిన ప్రతినిధులు గురువారం కార్యలయం కౌన్సిలింగ్ కేంద్రం ముందు ఆందోళన వ్యక్తం చేశారు కౌన్సిలింగ్ కేంద్రం కు వస్తున్న వివిధ మండలాల వృద్ధులు కౌన్సిలింగ్ కేంద్రం నుంచి తమకు సాయం చేస్తున్న సీనియర్ సిటిజన్స్ ప్రభుత్వ కమిటీ సభ్యులను కర్కషంగా వెళ్ళ గొట్టిన తీరు పై సీనియర్ సిటిజన్స్ కమిటీ ల జగిత్యాల డివిజన్ అధ్యక్షులు బి రాజేశ్వర్ కోరుట్ల డివిజన్ అధ్యక్షులు పబ్బా శివానందం మెట్ పల్లి డివిజన్ అధ్యక్షులు వొజ్జల బుచ్చి రెడ్డి తదితర వివిధ మండల సంఘాల ప్రతినిధులు తీవ్ర ఆందోళనలు వ్యక్తం చేస్తున్న అన్ని డివిజన్ మండలం కేంద్రాల్లో తమ కౌన్సిలింగ్ కేంద్రమును తిరిగి మాకు అప్పగించే వరకు నిరాహార దీక్ష లు ఆందోళన కార్యక్రమాలు కొనసాగిస్తామని ప్రకటించారు

# అక్రమంగా నిల్వ ఉంచిన 5 క్వింటాళ్ల రేషన్ బియ్యం స్వాధీనం

**వ్యక్తిపై కేసు నమోదు**



చిట్యాల జులై 23(వుదయం ప్రతినిధి)అక్రమంగా నిల్వ ఉంచిన 5 క్వింటాళ్ల రేషన్ బియ్యం స్వాధీనం చేసుకున్నట్లు చిట్యాల ఎస్సై పోచంపల్లి సతీష్ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు చిట్యాల మండల పరిధిలోని ముచినపర్తి గ్రామానికి చెందిన గౌరిశెట్టి సత్యనారాయణ అనే వ్యక్తి తన నివాసంలో అక్రమంగా రేషన్ బియ్యాన్ని నిల్వ ఉంచాడనే నమ్మదగిన సమాచారం మేరకు చిట్యాల పోలీసులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు అని వెల్లడించారు ఈ తనిఖీలలో సత్యనారాయణ ఇంట్లో ప్రభుత్వ సరఫరాకు చెందిన 5 క్వింటాళ్ల రేషన్ బియ్యం చట్టవిరుద్ధంగా నిల్వ ఉంచినట్లు గుర్తించి, ఆ బియ్యాన్ని పోలీసులు స్వాధీనం చేసుకొని సదరు వ్యక్తిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు తెలిపారు. పేద ప్రజలకు పంపిణీ చేయాల్సిన ప్రభుత్వ సబ్సిడీ రేషన్ బియ్యాన్ని ఎవరైనా అక్రమంగా నిల్వ చేసినా, కొనుగోలు చేసినా లేదా విక్రయించినా వారిపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# ఎస్ఐఆర్ సర్వే విజయవంతంగా పూర్తి చేసిన బీఎల్‌వోకు సన్మానం



రాయపర్తి జులై 23 (వుదయం ప్రతినిధి):పాలకుర్తి నియోజకవర్గం రాయపర్తి మండలంలోని మహబూబ్‌నగర్ గ్రామంలో ఎస్ఐఆర్ (ప్రత్యేక ఓటరు జాబితా సర్వే)ను విజయవంతంగా, సంపూర్ణంగా పూర్తి చేసిన సందర్భంగా గ్రామ బీఎల్‌వో ఎస్.డి. యాకూబ్‌ను గ్రామ సర్పంచ్ పెండ్లి మహేందర్ రెడ్డి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజల సహకారంతో ఎస్ఐఆర్ సర్వే పూర్తి కావడం

అభినందనీయమని, ఎన్నికల ప్రక్రియలో బీఎల్‌వోల సేవలు ఎంతో కీలకమని పలువురు నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ బీఎల్ఏ సాత్తుపెల్లి రాజు, కాంగ్రెస్ ఎస్సీ సెల్ జిల్లా కన్వీనర్ ఇల్లందుల భగవాన్, గ్రామ మైనారిటీ అధ్యక్షుడు ఎస్.డి. మైనుద్దీన్, గ్రామ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వార్షిక తనిఖీల్లో భాగంగా పెగడపల్లి పోలీస్ స్టేషన్ తనిఖీ..

**జిల్లా సుపరేండెంట్ అఫ్ పోలీస్ అశోక్ కుమార్**
**ప్రజలకు సత్వర న్యాయం**
**విజిబుల్ పోలీసింగ్ పై ప్రత్యేక దృష్టి సారించాలి...**

జగిత్యాల జులై 23 (వుదయం ప్రతినిధి) వార్షిక తనిఖీ సందర్భంగా ఎస్పీ స్టేషన్ లోని వివిధ విభాగాలు రికార్డులు రిజిస్టర్లు క్రైమ్ రికార్డులు జనరల్ డైరీ ఆర్మ్ రూమ్ స్టోర్స్ లాకప్ రూమ్‌లను పరిశీలించారు పెండింగ్‌లో ఉన్న కేసులను రివ్యూ చేసి విచారణలో ఉన్న కేసుల పురోగతిపై సమీక్ష జరిపారు స్టేషన్ పరిధిలోని శాంతిభద్రతల పరిస్థితులు నేరాల స్థితిగతులపై నవివరంగా అడిగి తెలుసుకున్నారు ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రజలకు మరింత చేరువయ్యేలా పోలీస్ విధులు ఉండాలని ప్రతి ఫిర్యాదుపై తక్షణం స్పందించి బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని అన్నారు మహిళల భద్రత సైబర్ నేరాల నివారణ మాదక ద్రవ్యాల వ్యసన నిర్మూలనకు తీసుకుంటున్న చర్యలను సమీక్షించారు కేసుల విచారణలో స్పీడ్ ఇన్వెస్టిగేషన్ సాక్ష్యాల సేకరణలో నిష్పక్షపాత దృక్పథం అవసరమని సూచించారు ఈ సందర్భంగా రిసెప్షన్ వర్టికల్ నిర్వహిస్తున్న మహిళా కానిస్టేబుళ్లు ను పిటిషన్ మేనేజ్మెంట్లో ఎంట్రీ చేసిన డాటా ను తనిఖీ చేశారు రిసెప్షన్‌ఈస్ట్ గా ప్రతి దరఖాస్తు పై తప్పనిసరిగా పిటిషన్ మేనేజ్మెంట్ లో జనరేట్ చేసినా రిసిప్ట్ ఇవ్వాలని సూచించారు పోలీస్



స్టేషన్ పరిసర ప్రాంతాల్లో 5ఎస్ విధానాన్ని పాటిస్తూ పరిశుభ్రంగా ఉండేటట్లు అదేవిధంగా ఫైల్స్ క్రమపద్ధతిలో నిర్దేశిత ప్రదేశాల్లో ఉండేటట్లు చూసుకోవాలని సూచించారు అనంతరం సిబ్బంది తో మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ అంతా పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్రతి ఒక్కరు బాధ్యతాయుతంగా ఉంటూ విధి నిర్వహణలో క్రమశిక్షణతో ఉండాలని సూచించారు పోలీస్ శాఖ నూతన టెక్నాలజీ అధునాతన టెక్నాలజీ ఉపయోగిస్తున్న దాని గురించి అధికారులకు సిబ్బందికి పూర్తి అవగాహన ఉండాలని సూచించారు సిబ్బంది కి ఏమైనా సమస్యలు ఉన్నాయా అని ఏమైనా ఉంటే తమ దృష్టి కి తీసుకొని రావాలని సూచించారు తనిఖీ అనంతరం ఎస్పీ పోలీస్ స్టేషన్ ప్రాంగణంలో మొక్కలు నాటారు పచ్చదనం పరిశుభ్రతపై ప్రతి పోలీస్ సిబ్బంది కృషి చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో డీఎస్పీ పురుషోత్తం రెడ్డి మల్యాల సిఐ రాజ్ కుమార్ డిసిఆర్బి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ పెగడపల్లి ఎస్సై కిరణ్ కుమార్ కిరణ్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

# నీట్ నిర్వహణలో కేంద్రం విఫలం!

**పరీక్షల బాధ్యత రాష్ట్రాలకు అప్పగించాలి**
**సోషల్ జస్టిస్ ఫోరం వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి అచ్చ వినోద్ కుమార్ డిమాండ్**



వరంగల్ టౌన్, జూలై 23 (వుదయం ప్రతినిధి) : దేశవ్యాప్తంగా నిర్వహించే నీట్ (చీజుజు) పరీక్షను పారదర్శకంగా నిర్వహించడంలో కేంద్ర ప్రభుత్వం సంపూర్ణంగా విఫలమైందని సోషల్ జస్టిస్ ఫోరం వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి, పెరిక సంఘం జిల్లా అధ్యక్షుడు అచ్చ వినోద్ కుమార్ తీవ్రంగా మండిపడ్డారు. కేంద్ర విద్యాశాఖ వైఫల్యం, అవినీతి విధానాల వల్ల రాత్రింబవళ్లు కష్టపడి చదివిన విద్యార్థుల భవిష్యత్తు అంధకారంలోకి నెట్టబడటం విచారకరమన్నారు.

?ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...

?తల్లిదండ్రుల కష్టం బూడిదలో పోసిన పన్నీరు: ఎంతోమంది పేద, మధ్యతరగతి తల్లిదండ్రులు తమ పుస్తెలు అమ్మి, అప్పులు చేసి, కడుపు కట్టుకుని పిల్లలను కోచింగ్‌లకు పంపారని, పేపర్ లీకేజీల వల్ల వారి త్యాగాలు బూడిదలో పోసిన పన్నీరయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు.? పేపర్ లీకేజీల కారణంగా మనస్తాపానికి గురై విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకుంటున్నా కేంద్ర ప్రభుత్వం చలించడం లేదని, ఇందుకు బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.?రాష్ట్రాలకు అధికారాలు ఇవ్వాలి: కేంద్రం తన చేతకానితనాన్ని ఒప్పుకొని, నీట్ నిర్వహణ బాధ్యతలను ఆయా రాష్ట్ర ప్రభుత్వాలకే అప్పగించాలని కోరారు. ఒకవేళ రాష్ట్రాలు కూడా సరిగా నిర్వహించకపోతే ప్రజలే ఆయా ప్రభుత్వాలకు తగిన గుణపాఠం చెబుతారని స్పష్టం చేశారు. ?కేంద్ర ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం ఆడటం మానుకోవాలని, నీట్ నిర్వహణను రాష్ట్రాల పరిధిలోకి తీసుకురావాలని ఆయన డిమాండ్ చేశారు.

# ఆకేరు వాగులో అక్రమ ఇసుక దందా?



ధూప తండా పరిధిలో యథేచ్ఛగా తవ్వకాలు.. అధికారుల చర్యలు తీసుకోవాలని గ్రామస్తుల డిమాండ్. పర్వతగిరి, జులై 23 ( వుదయం ప్రతినిధి ):వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం ధూప తండా గ్రామపంచాయతీ పరిధిలోని ఆకేరు వాగులో అక్రమ ఇసుక తవ్వకాలు కొనసాగుతున్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. గ్రామానికి చెందిన కొందరు లీడర్ల ఆధీనంలో ఇసుక దందా యథేచ్ఛగా సాగుతోందని స్థానికులు ఆరోపిస్తున్నారు. వాగు నుంచి నిబంధనలకు విరుద్ధంగా ఇసుక తరలించడం వల్ల భూగర్భ జలాలపై ప్రభావం పడటంతో పాటు పర్యావరణానికి నష్టం కలుగుతుందని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రాత్రి వేళల్లో కూడా ఇసుక తరలింపులు జరుగుతున్నాయని, సంబంధిత అధికారులు స్పందించి అక్రమ రవాణాను అడ్డుకోవాలని కోరుతున్నారు. అక్రమ ఇసుక తవ్వకాలపై రెవెన్యూ, మైనింగ్ శాఖ అధికారులు సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

# నీట్ పేపర్ లీకేజీ, రాహుల్ గాంధీ అరెస్టును ఖండిస్తూ కాంగ్రెస్ పార్టీ శ్రేణుల నిరసన




హసన్ పర్తి జూలై23 (వుదయం ప్రతినిధి): నీట్ పేపర్ లీకేజీ, రాహుల్ గాంధీ అరెస్టు ను ఖండిస్తూ సంగీభావంగా 1వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చిర్ర రాము గౌడ్ ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు నిరసన కార్యక్రమం చేపట్టారు. వర్ధన్నపేట నియోజకవర్గ శాసనసభ్యులు ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, హన్మకొండ జిల్లా అధ్యక్షుడు ఇనుగాల వెంకటరామ్ రెడ్డి ఆదేశాల మేరకు, నీట్ పేపర్ లీకేజీ వ్యవహారంలో భారత విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం ఆడుతున్న మోడీ ప్రభుత్వ మొండి వైఖరిని ఎండగడుతూ ఢిల్లీ లో రాహుల్ గాంధీ, కాంగ్రెస్ పార్టీ ఎంపీ లు సీనియర్ నాయకుల శాంతియుత నిరసన యాత్ర లో రాహుల్ గాంధీ అక్రమ అరెస్టు ను నిరసిస్తూ శాంతియుత నిరసన కార్యక్రమం నిర్వహించారు. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రధాని నరేంద్ర మోడీ దిష్టి బొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ 1వ డివిజన్ అధ్యక్షుడు చిర్ర రాము గౌడ్ మాట్లాడుతూ...,

నీట్ ప్రశ్నాపత్రం లీకేజీ వ్యవహారం దేశ విద్యా వ్యవస్థ పై తీవ్రమైన చెరగని మచ్చ అని, లక్షలాది మంది విద్యార్థుల కష్టాన్ని ఆశయాలను దెబ్బ తీసిన ఈ ఘటన పై కేంద్ర ప్రభుత్వం బాధ్యత వహించి వెంటనే కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. దీనితో పాటు దేశ ప్రజలకు ముఖ్యంగా విద్యార్థులకు ప్రధాని నరేంద్ర మోడీ బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేసారు. దేశ ప్రజలు విద్యార్థుల ప్రశ్నలకు సమాధానం చెప్పలేని మోడీ ప్రభుత్వం నిరసనలను అణచి వేయడానికే పోలీసు బలాన్ని ఉపయోగిస్తోందని, ఇది మోదీ ప్రభుత్వ నిరంకుశ పాలనకు నిదర్శనం అని ప్రశ్నించే గొంతులను, దేశ ప్రజలను, విద్యార్థులను నిరంకుశంగా అణచి వేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. యువత ఆగ్రహాన్ని తిరుగుబాటును లాఠీలతో ఆపలేరని ఎన్ని కేసులు నిర్భందాలు అరాచకాలు సృష్టించినా విద్యార్థులు ఢిల్లీ లో నిరసన కార్యక్రమాలు నిర్వీరామంగా కొనసాగిస్తున్నారని తెలిపారు. ఈ పోరాటంలో అంతిమంగా దేశ ప్రజలు, యువత మరియు విద్యార్థులు విజయం సాధిస్తారని ఆశభావం వ్యక్తం చేసారు. ఈ నిరసన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏనుమాముల మార్కెట్ డైరెక్టర్ రైతు రాజు, దేవరకొండ అనిల్, సంపత్ యాదవ్, డబ్బా శ్రీను, చిట్టి నర్సయ్య, జోరుక పూల, తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ ఆసుపత్రులు 'క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్ చట్టం' పాటించాల్సిందే

**నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు: డిఎంహెచ్ఓ డాక్టర్ ఏ. అప్పయ్య**

హనుమకొండ,జూలై 23 (వుదయం ప్రతినిధి) : జిల్లాలోని ప్రైవేటు క్లినిక్‌లు, ఆసుపత్రులు, డయాగ్నోస్టిక్ సెంటర్లు తప్పనిసరిగా 'క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్ చట్టం' నిబంధనలకు అనుగుణంగానే పనిచేయాలని హనుమకొండ జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డాక్టర్ ఏ. అప్పయ్య ఆదేశించారు. ఇటీవల పత్రికల్లో వచ్చిన కథనాలు, అందిన ఫిర్యాదుల నేపథ్యంలో గురువారం ఆయన పలు ఆసుపత్రులు, క్లినిక్‌లలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు.?గాయత్రీ క్లినిక్, ప్రానా హాస్పిటల్ (ఊరుగొండ), అపర్ణ నర్సింగ్ హోమ్, లాస్య హాస్పిటల్ (హనుమకొండ) లను తనిఖీ చేసి, రోగులు మరియు వారి బంధువులతో చికిత్స, సేవలకు సంబంధించిన వివరాలు అడిగి తెలుసుకున్నారు.?నిబంధనలు ఉల్లంఘించిన ఆసుపత్రులకు నోటీసులు జారీ చేస్తామని హెచ్చరించారు.ఆసుపత్రుల్లో వివిధ వైద్య సేవలకు వసూలు చేసే ఫీజుల వివరాలు, కన్సల్టెంట్ డాక్టర్ల సమాచారం రోగులకు స్పష్టంగా కనిపించేలా ప్రదర్శించాలి.

?అవసరమైన చికిత్సే అందించాలి. రోగులను అనవసర పరీక్షలతో ఇబ్బందులకు గురిచేయకూడదని, మానవతా దృక్పథంతో వ్యవహరించాలని స్పష్టం చేశారు.? వైద్యులు తమ విద్యార్హతలకు సంబంధించిన వైద్యం మాత్రమే



అందించాలి. అనుమతి పొందిన సిబ్బంది, టెక్నీషియన్లు మాత్రమే సేవలు అందించాలి. డాక్టర్లు మారితే ముందస్తు సమాచారం ఇవ్వాలి.?డెంగ్యూ నిర్ధారణ పై స్పష్టత: రాపిడ్ టెస్ట్‌ల ద్వారా డెంగ్యూను నిర్ధారించకూడదని, కేవలం 'ఎలీసా (జుూ×ూూ)' టెస్ట్ ద్వారానే నిర్ధారించాలని తెలిపారు. ప్లేట్‌లెట్లు తగ్గిన ప్రతి కేసునూ డెంగ్యూగా భావించి రోగులను భయాందోళనకు గురిచేయవద్దన్నారు.? స్కానింగ్ కేంద్రాల్లో పిండం ఎదుగుదల, అవయవ లోపాలను గుర్తించడానికి మాత్రమే స్కానింగ్ చేయాలి. చట్టవిరుద్ధంగా లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. బయో మెడికల్ వ్యర్థాల నిర్వహణ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలన్నారు.?ఈ తనిఖీ కార్యక్రమాల్లో దామెర వైద్యాధికారి డాక్టర్ మహేందర్, మురళి మనోహర్, ఇతర సూపర్‌వైజరీ సిబ్బంది పాల్గొన్నారు.

# కోనాపురంలో పలు ఆలయాలకు విద్యుత్ సౌకర్యం

**నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సహకారంతో పనులు ప్రారంభం.**



చెన్నారావుపేట జూలై 23 (వుదయం న్యూస్ ప్రతినిధి)
చెన్నారావుపేట మండలం, కోనాపురం గ్రామంలోని పలు ఆలయాలకు విద్యుత్ సరఫరా పనులు గురువారం వేగవంతంగా ప్రారంభమయ్యాయి. గ్రామంలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయం, గౌడ కుల ఆరాధ్య దైవమైన శ్రీ కంఠమహేశ్వర స్వామి ఆలయాలకు నర్సంపేట నియోజకవర్గ శాసనసభ్యులు దొంతి మాధవ రెడ్డి సహకారంతో ఈ పనులను చేపట్టారు. సమీపంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం దగ్గర ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ నుండి కొత్తగా విద్యుత్ స్తంభాలు నాటి పనులను ప్రారంభించారు. ఆలయాలకు విద్యుదీకరణకు సహకరించిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డికి గ్రామ ప్రజల తరఫున సర్పంచ్ మైదం రాకేష్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.
ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ మండల నరసింహారావులు, కాంగ్రెస్ పార్టీ మండల కార్యదర్శి ఆవుల రాములు, వార్డు సభ్యులు, ఆలయ అర్చకులు శ్రీకృష్ణచార్యులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడి పై కేసు నమోదు..

**యువతిని నమ్మించి మోసం చేసిన యూత్ కాంగ్రెస్ నాయకుడు...**
**యువతిని అవమానించిన అతని బావపై కూడా కేసు నమోదు**

పర్వతగిరి, జులై 23 ( వుదయం ప్రతినిధి ): యువతిని నమ్మించి మోసం చేసిన పర్వతగిరి మండల కాంగ్రెస్ పార్టీ యూత్ ప్రెసిడెంట్ గొడుగు వినయ్ వ్యవహారంలో పోలీసులు చర్యలు ముమ్మరం చేశారు. బాధితురాలిని మానసికంగా వేధిస్తూ, అత్యంత విపరీతమైన ధోరణితో దూషించిన వినయ్ బావ భాషబోయిన వీరస్వామిపై కూడా పర్వతగిరి పోలీసులు కేసు నమోదు చేశారు. బాధితురాలు గుండా మానస ఇచ్చిన ఫిర్యాదు, సాక్ష్యాల ఆధారంగా పోలీసులు ఈ చర్య తీసుకున్నారు. బాధితురాలి కథనం ప్రకారం.. పెళ్లి పేరుతో తనను శారీరకంగా లొంగదీసుకుని మోసం చేసిన వినయ్‌ను నిలదీయగా, అతని బావ భాషబోయిన వీరస్వామి కూడా రంగంలోకి దిగాడు. వినయ్‌కు మద్దతుగా నిలుస్తూ బాధితురాలి పట్ల అత్యంత అహంకారపూరితంగా వ్యవహరించాడు. బాధితురాలిని ఫోన్లలోనూ, ప్రత్యక్షంగానూ అసభ్య పదజాలంతో తిడుతూ, తీవ్రమైన బెదిరింపులకు పాల్పడ్డాడు. రాజకీయ అండదండలు ఉన్నాయనే గర్వంతో వీరస్వామి బాధితురాలి కుటుంబ సభ్యులను సైతం తీవ్రంగా అవమానించినట్లు సమాచారం. బాధితురాలిని పెళ్లి చేసుకోమంటే చంపేస్తానంటూ వినయ్ బెదిరించగా, దానికి తోడు అతని బావ వీరస్వామి కూడా తోడై విపరీతమైన ధోరణితో దూషణలకు దిగడంతో బాధితురాలు పోలీసులను ఆశ్రయించింది. ప్రధాన నిందితుడు గొడుగు వినయ్‌తో పాటు, అతనికి సహకరిస్తూ బెదిరింపులకు పాల్పడిన భాషబోయిన వీరస్వామిపై కూడా పోలీసులు వివిధ సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. అధికార కాంగ్రెస్ పార్టీకి చెందిన ముఖ్య నాయకుడు కావడం, వినయ్ తల్లి ఉపసర్పంచ్ కావడంతో ఈ కేసు స్థానికంగా సంచలనంగా మారింది. బాధితురాలికి న్యాయం జరిగేలా చూడాలని మహిళా సంఘాలు డిమాండ్ చేస్తుండగా, పోలీసులు కేసు దర్యాప్తును వేగవంతం చేశారు.

